"The relief-seeking spouse cannot turn a blind eye and fail to inquire about a deduction or credit claimed on a tax return where the amount of the deduction or credit is so large that it would reasonably put him or her on notice that he or she should inquire further," the court said. In this case, a wife who paid household bills out of a joint checking account should have noticed that their tax return reported a cost basis in an investment of $107,456 when her husband had written checks totaling only $21,500 to pay for it.

: I'm writing in regard to the woman whose husband's lack of business sense cost them their life's savings. Her letter was proof that a woman's intuition can be more valuable than what a man thinks he knows.

A few months after "Dean" and I were married (we were both 22), I co-signed a loan for him to start his own business. Not long after, an employee of his stole $13,000. I knew this man was stealing and told Dean. He said, "Shut up and butt out. I can run this business without your help." We separated within two weeks and then divorced. Before the year was up, Dean had borrowed and lost $65,000 from the bank, and then he declared bankruptcy. Although I never saw any of the money or signed for it, his creditors came after me, and I lost everything, including my house, my car and my job.

At least I got rid of that idiot and learned a valuable lesson. I knew more about business when I was 22 than he knows today. I never wanted to co-sign that original loan because I knew he had no business sense, but his parents pressured me. Now I wish I had followed my instincts and just said NO.

I believe many a woman has been pressured and manipulated into going against her good judgment to provide ego satisfaction for a man. I learned from that experience never to go against my gut. – Smarter in Texas

*Dear Smarter: I've often said what you FEEL can be more important than what you know. Thanks for providing more evidence that it pays to trust your intuition.*

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

---

## ATTENTION PHYSICIANS!!!

MEDICAL CLAIMS PAPERWORK?

We take care of it all!







- Electronic claims processing
- Complete billing service
- Office computer assistance
- Electronic claims computer modules
- Payment made to doctor or patient
- Patient billing and paperless
- Insurance processing

MEDICAL CLAIMS SHOULD NOT BE A BURDEN.

EFFICIENT MEDICAL BILLING, INC.
P.O. Box 5745
Trenton, NJ 08638-0745
(609) 883-3989

---

## BHAVATH SAI ENTERPRISES

For All Your SAREE Needs

Marriages/Occasions

Kanjeevaram Silks, Mysore Silks, Kosa Silks,

Kalakshetra, Venkatagiri, Paturu, Gadwala etc.

Latest Designs/Wholesale Enquiries Invited

RANJANI POTHURI

(908)308 1709 (Evenings)

---

## Rajeshwer Rao Kokkirala D.D.S.,

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

# STEP IN THE RIGHT DIRECTION

## WHY DO WE CELEBRATE DASARA?

Dasara is celebrated for ten days during the month called Āswayuja. This year the festival begins on October 16. There are two reasons for celebrating this holiday. First, it is believed that Goddess Durga killed the evil demon Mahishasura. Second, on the tenth day of Dasara, called "Vijayadasami". Arjuna retrieved his Gandiva Bow from its hiding place and defeated the Kauravas in a battle.

In many parts of Southern India, to celebrate this holy occasion, houses are decorated with a collection of dolls and deities; this tradition is called "Bommala Koluvu". Many cultural events also take place in temples. Furthermore, Goddess Durga and Saraswathi are worshipped with great fervor. In North India, this is the time when people perform Garba. In Calcutta, a large statue of Durga is decorated and paraded through the streets amongst worshippers.

As mentioned earlier "Vijayadasami" (Vijaya denotes victory and Dasami means tenth day) is a very auspicious day to begin one's education, and also to become initiated into learning dance, music, and other arts. All the gurus are honored on this day so that the student may be successful.

**HAPPY DASARA!**
**MAY YOU BE SUCCESSFUL IN YOUR FUTURE ENDEAVORS!!**



# TALES TO LIVE BY

An Occasional Series

## *Plan-Ahead, Think-Fast, and Wait-And-See*

In the middle of a jungle in India there was once a beautiful pond. In the pond lived three fish who were the best of friends, though each had a different idea of how to live a good life.

"Plan ahead!" the first one always said. "You never know exactly what's going to happen in the future, that is true. But if you are wise, you can try to be prepared for whatever may happen. Plan ahead-that's what I always say!" And so everyone called him "Plan-Ahead."

"Think fast!" said the second fish. "Your plans can always be spoiled, but if you think fast you can always make the best of things. Think fast-that's my motto!" And so everybody called him "Think-Fast.."

"Wait and see!" the third one kept repeating. "Your plans can always be spoiled, and thinking too fast can cause you to make mistakes. Wait and see-that's the thing to do!" And so everyone called him "Wait-And-See."

One day the three friends were swimming together when they overheard a group of fishermen talking. "There are a lot of fish in this pond," said one. "Let's come back tomorrow with our big nets and drag the pond. That way we can catch all the fish and sell them at the bazaar for a good price."

The other fishermen agreed to this plan . They all went back to their homes to get their nets ready for the next day.

As soon as the men had gone, the three fish met together to decide what to do. Plan-Ahead made the first suggestion. "If we do not leave this place, we will surely be caught in the nets," he said. "I have a good plan of escape. There is an underground river that leads from this pond to a lovely big lake not far from here. Let us go quickly and leave this place forever."

But Think-Fast did not like this idea. "This pond has been my home for a long time, and I do not want to leave," he said. "When the fishermen come, I will think fast and escape their nets somehow or other."

The third fish, Wait-And-See, paid no attention to either of them. "Who knows?" he said. "Maybe those fishermen won't even come here tomorrow. There are a lot of other lakes and ponds around here for them to fish in. Even if we go to the other lake, they might follow us there and catch us anyway. If I have to be caught, I would rather be caught here in my own home than in some strange place I know nothing about."

Plan-Ahead saw that his two friends would not change their minds, so he said good-bye to them and swam off to his new home.

Think-Fast went off by himself to get a good night's rest so that he would be able to think quickly the next day.

But Wait-And-See went about as usual in his slow and lazy way.

The next day the fishermen did come back, and sure enough, they caught all the fish in the pond-all except Plan-Ahead, of course, who had already gone away.

When Think-Fast saw that he was caught in the net, he thought fast. Flopping over on his side, he lay very still as if he were dead. The fishermen said, "Look here! This one is already dead!"

They took him from the net and threw him down near the edge of the pond. When they turned back to their nets, Think-Fast leaped quickly into the water and swam away.

But poor old Wait-And-See did not get away. Before he even knew what was happening, he was caught fast in the fishermen's net, with no chance to escape. And so, because he could neither plan ahead nor think fast, he ended up on the fishmonger's stand in the town bazaar.

<u>Tales from India</u>, Retold by Asha Upadhyay

### *'Leaves in the Wind'*

*Dr. Puttaparthi Narayanacharya*

*I dipped my head in sacred waters*
*And caught cough and cold;*
*I bent my head at the feet of a bearded man,*
*Who smeared it with dust.*

*I shouted to the clouds, expecting a reply*
*But my nerves became weak*
*I prostrated before the idols*
*But they didn't open their eyes.*

*I read the sacred books days and nights*
*And lost my sleep over them*
*The words were good, but where is God?*

*I turned to my heart and saw in it*
*A sharp ray of light, flickering.*
*I was ecstatic. I said to myself,*
*'You are the light; the others a fantasy'*

---

*Are you devoid of character?*
*Fond of hypocrisy?*
*Thirsty for blood,*
*The blood of the poor and the destitute?*

*Then do penance to be born in India,*
*You'll be adored as a big gun.*
*But remember never to fail to harp on the past*
*That is your savior.*

*(see next issue for biography of author)*

Contributors:
Bharathi Bhavaraju
Rajita Bhavaraju
Vasudha Bhavaraju
Pavani Kalluri
Madhavi Karra
Ramesh Karra
Usha Sree R. Kidambi

## *POINT TO PONDER*

My daughter's friend came to visit last week. Surprisingly, the three of us had a very thought-provoking, stimulating conversation about various topics: Hinduism, the mistreatment of women, the difficulties of being a graduate student, the difficulties of being the parent of a graduate student. All in all, it was a very heartwarming experience. I found that I could speak with my daughter and her friends more easily than I can mix with people of my own age.

Also, I seem to have no problem dealing with my American peers at work; I have formed some very solid friendships with a young Chinese man, a divorced mother of two, and a Jewish grandmother. On the surface, I would not seem to have much in common with these people. Yet, they have proven to be compassionate, fun, and understanding. I am able to share my hopes and sorrows with these friends without worrying about being judged or misunderstood.

My problem is that I seem to have no Andhra friends. Although I should be able to relate quite well to people who share my cultural background, I find that I cannot share my experiences with Telugu adults. The conversation among people of my generation too often seems to focus on the superficial and the material. I am not able to share deep or personal problems with my own Andhra peers because I feel that they will not respect my privacy or be compassionate to my situation.

I would like to make friends who are Andhra. I hope to find people, other than my children's friends, with whom I can have a meaningful conversation, a sharing of ideas.

# The Desi Dilemma




**Can you relate to the person in the cartoon?**

**Are you confused about your career?**

**Are you feeling the pressure from your peers and parents?**

**Do you feel stressed?**

**If so, take a "Step in the Right Direction" with us and release your tensions & worries. Write to us at :**

A Step in the Right Direction
Telugu Fine Arts Society
1061 Vail Road
Parsippany, NJ 07084

తెలుగు కథానిక స్వర్ణోత్సవ —
రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో
బహుమతి పొందిన కథ

# గొప్పవాళ్ళు

నంబరేదో డయల్ చేయబోతూ, హాల్లోకివచ్చిన భర్తని చూసి ఆగింది రజిత.

"ఏమిటి అప్పుడే రెడీ అయ్యారీ వేళ?" అడిగింది ఆశ్చర్యంగా.

"మేస్త్రీ దగ్గరకి వెళ్ళాలి. ఇప్పుడయితేనే ఇంటి దగ్గర దొరుకుతాడు" అన్నాడు కృష్ణారావు.

"మేస్త్రీ దగ్గరకి మీరెళ్ళడమేమిటండీ?"

చికాగ్గా అంది. చిన్నగా నవ్వాడు.

"పనులవ్వాలంటే కొన్ని తప్పవు మరి" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.

"గుమస్తాలున్నారుగా. అయినా ఎట్లాగూ బిల్డింగు దగ్గరకు వస్తాడుగా?" అడిగింది డయల్ చేస్తూ. ఒక వర్కర్ దగ్గరకి తన భర్త వెళ్ళడమంటే సమాధాన పడలేకపోతున్నదామె.

"లేదులే. ఆయనో పెద్ద ఇంజనీరైపోయాడీ మధ్య. ఒకేసారి రెండు మూడు బిల్డింగులొప్పుకో వడం – పనివాళ్ళని ఇద్దరుముగ్గురుగా సర్దడం– తాను ఒక్కో చోట కాసేపు వుండడం. వర్కు స్లో అయితే ఖర్చు పెరగడమే. మనకు ఎక్కువ మందిని పంపి త్వరగా ముగిస్తాడో, మరొకర్ని మాట్లాడుకోమంటాడో తేల్చుకోవాలి" అన్నాడు.

పని మనిషి యాపిల్ జ్యూస్ తెచ్చిచ్చింది ఇద్దరికీ.

"ఈ నంబరు ఎప్పుడూ ఎంగేజ్డే. పొద్దున్నే ఈ మహాతల్లి ఎవరితో హస్కు వేసుకుందో" విసుక్కుంది.

ఏదో కామెంటు చేయబోయి ఊరుకున్నాడు.

"రాజా, మైత్రీ లేచారా?" అడిగింది పని మనిషిని.

"లేచారమ్మగారూ. నాగమణి స్నానం చేయిస్తున్నది"

"వేగంగా డ్రస్సు వేయమను. వాన్‌వాడు గొడవ పెడ్తాడు" అంది రజిత.

ఇద్దరూ తాగిన గ్లాసులు తీసికెళ్తూ. "బాబుగారూ. పెద్ద బాబుగారు తమర్నడిగారు" అంది పనిమనిషి.

"ఇది మూడోసారి ఆయన కబురుపెట్టడం – ఏదో పెద్ద పనున్నట్లు" హేళనగా అంది – మళ్ళీ డయల్ చేస్తూ.

"ఏమిటో సంగతి. అడగకపోయినావా" అన్నాడు కృష్ణారావు.

"సర్లెండి. ఆయనకేమీతోచక ఎవరో ఒకర్ని పిలుస్తుంటాడు. నాకెక్కడ తీరుబడి" అని – లైన్లో అవతలి కంఠం విని

"హల్లో సునీ. నేనే" అంది.

"ఏం లేదు. ఆ కుక్ విషయం రిమైండు చేద్దామని"

"నీవుమర్చిపోవులే. ఫంక్షన్ ఎల్లుండేగా. అందుకని"

> ఆ చిన్న గదిలోనే 'ఆయన' అని ఆమె సంబోధించిన కృష్ణారావు తండ్రి వుంటున్నాడు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బెడ్‌మీద వున్నాడాయన. ఒకప్పుడు వందమంది వర్కర్స్‌నీ మూడు వ్యాపారాల్నీ నియంత్రించిన మనిషి! తండ్రి తనకిచ్చిన ఆస్తిని పది రెట్లు పెంచిన మనిషి. కానీ, పెరిగే వయసునీ, తరిగే ఆరోగ్యాన్నీ మాత్రం 'కంట్రోల్' చేయలేక పోయాడు.

"కావాల్సిన సరుకులు – సరంజామా – సర్వర్లు. అంతా వాళ్ళనే తెచ్చుకోమని చెప్పావుగా. అడ్వాన్సేమైనా కావాలంటే వచ్చి తీసికెళ్ళమను"

"అలాగే" ఫోన్‌పెట్టేసింది.

"సింపుల్‌గా చేస్తే మంచిదేమో. బిల్డింగుకి చాలా అవుతున్నది"

గొణిగినట్లు అన్నాడు.

"మీ పొదుపు ఇక్కడ పాటించకండి. మనకున్నది ఇద్దరు. వాళ్ళ బర్త్‌డేలు కూడా గ్రాండ్‌గా చేయలేమా! మీ సంగతేమోగాని, నేను తలెత్తుకోలేను మా ఫ్రెండ్సు సర్కిల్లో"

అంది ఈసడింపుగా. నోటు బుక్కుని చేతిలోకి తీసుకుంటూ.

నిట్టూర్చబోయి, బలవంతాన ఆపుకున్నాడు. లేకపోతే మరో కామెంటు విసుర్తుంది.

లేచి బైటకు వెళ్తూ, గుర్తొచ్చి ఆగాడు. ఆ హాలుకొక మూలనున్న చిన్న గదిలోకి నడిచాడు.

"త్వరగా బైట పడండి. ఆయన సొద ఒక పట్టాన అవదు"

వెనుక నుండి హెచ్చరించింది రజిత పెద్దగా.

ఆ చిన్న గదిలోనే 'ఆయన' అని ఆమె సంబోధించిన – కృష్ణారావు తండ్రి వుంటున్నాడు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బెడ్‌మీదున్నాడాయన. ఒకప్పుడు వంద మంది వర్కర్సుని మూడు వ్యాపారాల్ని నియంత్రించిన మనిషి. తండ్రి తనకిచ్చిన ఆస్తిని పది రెట్లు పెంచిన మనిషి. కాని – పెరిగే వయసునీ,తరిగే ఆరోగ్యాన్ని మాత్రం కంట్రోలు చేయలేకపోయాడు.

కృష్ణారావు గదిలోకి రాగానే అశుభ్రమైన వాసనవచ్చింది.

'ఆమె వచ్చి ఐదునిమిషాలు నిలబడగలిగితే, పనివాళ్ళు శుభ్రంగా చేస్తారు. ఆవిడకా ఓపికా, ఇంట్రెస్టూ లేవు. తనేమో బిజీ అయిపోయాడు వ్యాపారాల్లో. పైగా మరో బిల్డింగు పనీ ప్రారంభించాడు. ఇహ ఇక్కడ పని వాళ్ళది ఇష్టారాజ్యం' నిట్టూర్చాడు.

"ఏమిటి పిలిచారట?"

అడిగాడు ఇబ్బందిగా నిలబడి.

తండ్రి కళ్ళెత్తి కొడుకుని చూశాడు. అంత అనారోగ్యంలోనూ, తన మనసూ, చెవులూ పస్జె

తెలగరెడ్డి పుల్లయ్య

శ్రీముఖ దీపావళి కార్యక్రమం – నవంబరు 13, 1993
న్యూ బ్రన్స్‌విక్ హైస్కూల్, న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ
నాటిక,పాటలు,నృత్యాలు ఎన్నెన్నో:కార్యక్రమంలో పాల్గొనదలచినవారు: సన్యాసిరాజు (908) 985-0577 విందుకు సహాయం చేయదలచినవాళ్లు: లక్ష్మి (908) 906-8950 లను పిలవండి.

యడం – శిక్షగానే భావిస్తున్నాడాయన. తన అనారోగ్యం కంటే, ఇంట్లో వాళ్ళ నిర్లక్ష్యమే అమితంగా బాధిస్తున్నది. అందుకే ఏదో చెబ్దా మనుకుని కూడా అనవసరం అని భావించి ఆగిపోయాడు.

తండ్రి చేయి గుండెల మీదుండడం చూసి "గుండెల్లో నొప్పా? డాక్టర్ని రమ్మంటాను. ఉన్న బాధలన్నీ ఆయన్తో చెప్పండి" అన్నాడు కృష్ణారావు.

"వస్తాను. పన్లతో బిజీగా వున్నాను" అంటూ బైటకు నడిచాడు.

ఆయనవిచారంగా కొడుకు వెళ్ళిన వైపు చూస్తుండిపోయాడు. జీవితమంతా శ్రమించి తనుకూడ బెట్టిన లక్షలు – ఈ వయస్సులో తనకెందుకుపయోగపడుతున్నాయని – ప్రశ్నించుకుంటు న్నాడిప్పడు.

ఇంకా గెస్టు లిస్టుతో సతమత మవుతున్నరజిత తలెత్తింది భర్తని చూసి.

"ఏమండోయ్. కారు అట్టే పెట్టండి. నాకుపన్లున్నాయి" అంది.

నిశ్శబ్దంగా తల ఊపి మళ్ళీ తన గదిలోకి వెళ్ళి స్కూటరు తాళాలు తీసుకున్నాడు.

"ఇలాంటి ఇరుకు సందుల్లో మనుషులెలా వుంటున్నారో" అని ఆశ్చర్య పోయాడు కృష్ణారావు.



Srimukha Deepavali Celebrations - Nov. 13,1993
New Brunswick High School, New Brunswick, NJ
Play, Songs, Dances etc. For participation: Sanyasiraju (908) 985- 0577, For dinner preparations Lakshmi (908) 906-8950

అసలు ఈ వాతావరణంలోకి తనొచ్చే అవసరం కలుగుతుందని కూడా అతనెప్పుడూ ఊహించలేదు. ఎప్పుడో ఆ మేస్త్రీ చెప్పిన గుర్తుల ప్రకారం వెదుకుతూ, ఒక పెంకుటింటి ముందు ఆగాడు. స్కూటరు పక్కకి తీసి గేటు దగ్గరికి వచ్చి పిలవబోతూ ఆగాడు, ఆ మేస్త్రీ ఎదురుగానే కనిపించేసరికి.

కాని అక్కడ కనిపించిన దృశ్యం అతనికి కొత్తగా, కొంత వింతగా అనిపించింది. మేస్త్రీ, మరో ఆడమనిషి, ఒక ముసలి వాడికి స్నానం చేయిస్తున్నారు.

"మీరా సార్. రండి రండి"

కృష్ణారావుని చూసి కంగారుపడి గేటుతీశాడు మేస్త్రీ.

"నీ పనికానివ్వు. నేను బైట నిలబడ్తాలే" అన్నాడు కృష్ణారావు.

"రోడ్డు మీద నుంచోడమేమిటి సార్.ఇక్కడ కూచోండి. అయిపోయింది" అంటూ కుర్చీ తెచ్చి వేశాడు.

ఇబ్బందిగా కూర్చున్నాడు. మొగమాటంగా మరో వైపు చూస్తూ కూర్చున్నా, అంతా ఆశ్చర్యంగా గమనిస్తూనే వున్నాడు.

ఆ వృద్ధుడికి డెబ్బైపైమాటే. ఎముకల గూడు మీద చర్మం లూజుగా వేళ్ళాడుతున్నది. ముఖం పీక్కుపోయి, కళ్ళుగుంటల్లా వున్నాయి, వంటి నిండా చీర కప్పుకున్న ఆడమనిషి మేస్త్రీ భార్యేమో, నీళ్ళు పోస్తున్నది. అతడు సబ్బుతో రుద్దుతుంటే తర్వాత అతడు టవల్తో తుడిచి పంచె చుట్టాడు. ఆ భార్యాభర్తలిద్దరూ ఆ ముసలి మనిషిని సగం నడిపించుకుంటూ, సగం మోసుకుంటూ తీసికెళ్ళి వరండాలో మంచం మీద కూర్చో బెట్టారు.

"మా నాన్నండి. పక్షవాతం వచ్చి ఒక కాలూ చెయ్యీ పడిపోయింది. ఆడవాళ్ళకేమో అలివి కాదు. రోజూ నేను చేయించాల్సిందే"

అంటూ టవల్తో చేతులు తుడుచుకుంటూ వచ్చాడు.

"గొప్పవాళ్ళు తమర్రావడం నాకేం బాగో లేదు సార్. కబురు పెడ్తే నేనే వచ్చేవాణ్ణిగా"

వినయంగా చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు మేస్త్రీ.

తనకంటే అతడే చాలా గొప్పవాడేమోనని మొదటిసారి అనిపించింది కృష్ణారావుకి.

## దగాపడ్డ చెల్లెళ్ళారా!

దగాపడ్డ చెల్లెళ్ళారా!
ఆధునిక యువతుల్లారా!!

వివాహవ్యవస్థను మార్చి
నూతన నిర్వచనాన్ని కూర్చి
కొత్త అర్థాన్నిచ్చి
సాగించాలి జీవన యాంత్రికవలయాన్ని.

అర్థంలేని ఆంక్షలతో
మత మౌఢ్యపు కట్టుబాట్లతో
అణచివేతకు గురిచేస్తే
బానిస బతుకుకు ఎరచేస్తే
మిగిలేదిక ఏముంది?
చీకటింట సుఖమేముంది?

ఆడమనిషంటే అంగడిలో బొమ్మ కాదు
అంగాంగ వర్ణననిస్తూ
అసభ్య రచనలను చేస్తూ
అశ్లీలతను ప్రదర్శిస్తూ
అవమానాలకు గురిచేస్తూ
అమానుషాలకు దారితీస్తూ
చేసే పనులకు స్వస్తి చెప్పాలి
చాటాలి బతుకుకో పరమార్థాన్ని.

ఆడదంటే అబలకాదు
ఆదిశక్తి అవతారమని
చైతన్యానికి ప్రతీక అనీ
జాతికి జీవమనీ
దేశానికి వెన్నెముకనీ
చాటాలి జనానికి
స్ఫూర్తినివ్వాలి మహిళాలోకానికి.

మతగోడలను పగులగొట్టి
కులవ్యవస్థను కూల్చివేసి
వరకట్నాన్ని కాలరాచి
అక్రమాలను అణచివేసి
ప్రతిఘటన కార్చిచ్చును రగల్చి
చెలరేగాలి ప్రభంజనంలా ముందుకు
స్త్రీశక్తికి దీటేలేదని,
దివ్యశక్తిగా ఉద్యమించి,
సమతను సాధించి,
మమతను పెంచి,
మానవతను ఉద్దీపించి,
ఉద్యమిస్తుంది మహంకాళిలా,
నీడనిస్తుంది దగాపడ్డ చెల్లెళ్ళకు
నిర్మిస్తుంది నవసమాజాన్ని వారికి
బాసటగా.

—డా. వకుళాభరణం లలిత
*Hyderabad, AP*

## ఏలుకో

పాలకడలిపై మెత్తని పడగపానుపు వీడి
ఏడుకొండలపై వెలసిన వెంకటేశ్వరా
దేవాదిదేవా దైత్యసంహారా
నిరతము నిన్నే కొలుతునయా ఓ కొండలరాయా
అయినా ఎందుకయ్యా ఇంతపరాకు
ఈ దీనుని మొరవిని రావేలనయ్యా
కరుణించి నన్నేల ఏలుకోవయ్యా కరుణాలవాలా!

ఇహ సుఖములకులోనై
నిన్ను మరచినమాట నిజమయ్యా
మాయతొలగినదయ్యా మర్మము తెలిసినదయ్యా
నీపాదసేవే నాకు శరణమని
తెలుసుకొంటినయ్యా ఓ తిరుమలవాసా!

మకరము కోరలనుండి కరిరాజును కాపాడిన
కరుణామయుడవు నీవేకదయ్యా
పసివాడగు ప్రహ్లాదుని బ్రోచిన పరమాత్ముడవు
నా మొరవినుటకింత కాలహరణమేలనయ్యా
కరకుతనము వీడవయ్య, కనికరము చూపవయ్య
వడ్డికాసులవాడ ఓ వెంకటేశా!!!

వయసుమళ్ళినదయ్య, శక్తి ఉడిగినదయ్య
కనుచూపు తగ్గినదయ్య, కండ కరిగినదయ్య
ఈ తనువు ముగిసేను నీ మోము కనిపిస్తే
నా కోరిక మన్నించి, నాకు దర్శనమిచ్చి
నీ దరి చేర్చుకో వడ్డికాసులవాడ!!!
తిరుమలా రమణ ఓ శ్రీనివాసా
ఏలుకోవయ్య నన్నేలుకోవయ్య

— ఎన్. ఎస్. ఎన్. మూర్తి
*Lexington, KY*

## ఏలాగో నీ దరి చేరాలి

ఏలాగో నీ దరి చేరాలి
ఏలాగైనా చేరాలి.....
శాశ్వత శాంతిని పొందాలి..... ॥ఏలాగో॥

కామక్రోధముల కోరలు తీసీ
మదమత్సరముల రోసీ....
లోభమోహముల లొంగదీసీ
మనసును నీపై గురి చేసీ.... ॥ఏలాగో॥

కర్మలు కర్మఫలంబులు సర్వము
నీకే అర్పణ చేసీ...
పాపపుణ్యముల వాసనె లేని
విధాన బ్రతుకును తెలవార్చీ.... ॥ఏలాగో॥

పూజలు చేశో వ్రతములు చేశో
యజ్ఞయాగముల చేశో....
తలక్రిందుగా తపముల్ చేశో
విసిగించేశో వేధించేశో.... ॥స్వాగత॥

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# యోగి వేమన

పట్టిసపు శకుంతలా గంగాధరం, Burr Ridge, IL

**పుట్టుపూర్వోత్తరాలు, విద్యాబుద్ధులు:**

ఊరు కొండవీడు, ఉనికి పశ్చిమవీధి
మూగచింతపల్లె మొదటి యిల్లు
ఎడ్డిరెడ్డి కులమదేమని దెల్పుదు
విశ్వదాభిరామ వినురవేమ!

చిత్తూరు జిల్లా చంద్రగిరిప్రాంతంలోని మూగచింతపల్లె అనే గ్రామంలో, శ్రీ యోగి వేమన జన్మించినట్లు పైపద్యంవలన స్పష్టమగుచున్నది. రెడ్డికులమందు జన్మించిన వేమన తల్లిదండ్రులు సంపన్న గృహస్థులు. ఒకరికింతపెట్టి తినగలిగిన స్తోమత యున్నవారు. అందుచేతనే వేమన "నేయిలేని తిండి నీయాన కసువది!", "కూరలేని తిండ కుక్కతిండి!" యని యనగలిగినాడు. వేమన చిన్నతనంలో ఆ వూరి లోని వీధిబడిలోనే చదువుకున్నాడు. అప్పుడాయన గురువు సోమశేఖరం. ఆయన వద్ద రామాయణ, భారతాలు, భర్తృహరి సుభాషితాలు వగైరాలు చదువుకొన్నాడు. చదువుతో పాటు సేద్యపుపనులు బాగుగా నేర్చుకొన్నాడు. పెరిగి పెద్దమైన వెనుక కొండవీడు చేరుకొన్నాడు. ముందు ముందు విరాగియైన పిమ్మట, కడప చిట్టివేలు, గుంటూరు వినుకొండ, కర్నూలు కొప్పిపాడు గ్రామాలలో బాగుగా సంచరించినట్లు చరిత్రకారులు చెప్పుచున్నారు.

ఈయన కాలమును గూర్చికూడ చాలా తర్జనభర్జనలు జరిగినవి. మనకొక చరిత్రయని వ్రాయబడకపోవుటయే దీనికి కారణము. ఎన్నియో అమూల్య విషయములు చరిత్రకందని కారణమున మనకు కానరాకుండపోయినవి. వేమన తను స్వంతముగా రాసిన యీ పద్యమును బట్టి యాతని కాలము నిర్ణయించుటకు సాధ్యమగుచున్నది.

నందన సంవత్సరమున
బొందుగ నాశ్వీజ శుద్ధ పున్నమ నాడా
బృందారకాద్రి సేతువు
సందున నొక వీరవీరుని జననమువేమా!

ఈ నందన సంవత్సరము 1652లో వచ్చినది. తిరిగి 1952లో వచ్చిన నందన సంవత్సరమును భారత ప్రభుత్వము మరొక యిరవై సం.లు అటుయిటుగా చేర్చి వేమన త్రిశతాబ్ది జయంతిని 1972 సం. అక్టోబరులో నిర్ణయించినది. దీనిని బట్టి వేమన కాలం 17.వ.శతాబ్దినాటిదని నిర్ణయింపవచ్చును.

వేమన కాలంనాటి సంపన్న గృహస్థులలో చక్కగా ఎదిగి, బరువు బాధ్యతలంతగా పట్టించుకోనవసరములేని యువకులకు పట్టిన దుస్థితే వేమనకు కూడా పట్టినదని చెప్పవచ్చును. తల్లిదండ్రుల గారాబములో పెరిగిన వేమన, వారి పిమ్మట అన్న వదినల ఆదరణలో, ఆటపాటలలో జులాయిగా తిరగడం నేర్చుకొన్నాడు. వయసులోనున్న వేమన స్త్రీలోలుడై సమస్తము ధారవోసినాడు. చేతులు కాలిన పిమ్మట నాకులు పట్టినట్లైనదతని పని. వెలయాలి పొందు మోహం మొత్తగా

ఇంటి యాలి విడచి యిల జారకాంతల
వెంట దిరుగువాడు వెర్రివాడు
పంటచేను విడచి పరిగలేరినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ!

అని పెండ్లి చేసుకొని సుఖంగా సంసారం సాగించాలని ప్రయత్నించాడు. కలలుగన్నాడు.

సుగుణవంతురాలు సుదతియైన!
బుద్ధిమంతులగుచు బుత్రులొప్ప
స్వర్గమేటికయ్య సంసారికికను
విశ్వదాభిరామ వినురవేమ!

కాని యాకలలెంతకాలమో నిలువలేదు. క్రమక్రమముగా నాతని యాశలన్ని యడియాసలు కాజొచ్చినవి. భార్య పరమగయ్యాళియైనట్లున్నది. అందుకనే కాబోలు

చెప్పులోని రాయి, చెవులోని జోరీగ
కంటిలోని నలుసు, కాలి ముల్లు
ఇంటిలోన పోరు, ఇంతింతగాదయా
విశ్వదాభిరామ వినురవేమ!

అలుమగని మాట కడ్డంబువచ్చినే
నాలుగాదు నుదుటి వ్రాలుగాని
యట్టియాలిని విడచి యడవినుండుట మేలు
విశ్వదాభిరామ వినురవేమ!

అని వాపోయాడు.

భాగ్యవంతురాలు పరుల యాకలి దప్పి
దెలిసి పెట్టనేర్చు, తీర్పనేర్చు
తనదు దుష్టభార్య, తనయాకలినేగాని
పరుల యాకలెరుగ దరయ వేమ!

యని చాలగ విసిగిపోయినాడు. వేమన కవిత్వంలో ఇట్టి దుష్ట ప్రవర్తన గల స్త్రీలపై ధ్వజమెత్తి చెప్పిన పద్యాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. అయినా కులస్త్రీలపై నతనికి మెండు గౌరవమున్నది. ఉత్తమ సంస్కారవంతులైన యువిదలపై నాతడు చక్కని పద్యములు చెప్పియున్నాడు.

గుణవతిగల గృహము గోమునొందించు
చీకటింట దివ్వెచెలగునట్లు
దీవెయున్న కొంప దివ్వె మల్చినట్లాయె
విశ్వదాభిరామ వినురవేమ!

గుణముగల్గియున్న గులసతి నెవ్వారు
నిందజేయలేరు నీతి జూచి
గుణములేకయున్న గులహీనురాలయా
విశ్వదాభిరామ వినురవేమ!

వేమన చెప్పిన పై వాక్యాలను చూసినట్లయిన అతడు జీవితంపై విరక్తి చెంది వైరాగులలో జేరిపోయినట్లు కనవచ్చును.

**వైరాగ్యము:** భార్యచేత ఆదరణ, గౌరవము పొందలేని వేమన చాలా విసిగి వేసారి పోయినాడు. దీనికి తోడు కుటుంబ పరిస్థితులు చికాకుపరచినవి. తన యన్న కుటుంబము ధనాభావమునకులోనై రాజ్యపదవులను బోగొట్టుకొని యవస్థపడుట గాంచిన వేమన వైరాగులను చేరి స్పర్శవేది విద్యను సాధించ దలచి తిరుగసాగెను. అహో రాత్రము తినుమును బంగారుచేయ సంకల్పములో శ్రమించిన వేమన యా సిద్ధిని సాధించెనో లేదో తెలియదుగాని, చివరకు వైరాగులతో చేరి పరమ గురువులకై వెదకుచు వెడలిపోయినాడు. ఈ విధంగా వైరాగులలో చేరి తిరిగే సమయంలో అతని అదృష్టం పండి అద్వైత మతాన్ని అవలంబించే సమయమాసన్నమైనది. లంబికాశివయోగి దర్శనం లభించింది. అతని దగ్గర చేరి శుశ్రూషచేసి, శివపంచాక్షరీమంత్రంతో ప్రాణాయామం సాధనచేసి, రాజయోగసిద్ధిని పొందాడు. మహాయోగియై అద్వైతమతంలో ఉన్నత శిఖరాల నధిరోహించి మహావేదాంతియైనాడు. శంకరవిజయమును, వేదాంతపంచదశిని రచించిన విద్యారణ్యుల శంకరాద్వైత ప్రభావము, తిక్కన సోమయాజి రచించిన మహాభారతమందలి శాంతి, అనుశాసనిక పర్వములలో ప్రతిపాదించబడిన శ్రీ శంకరుల యుపదేశము వేమన కవిత్వమునందు, బోధలయందును ప్రతిబింబించినది. ఈ విషయము మన మాతని పద్యములను చదువునపుడు బాగుగా వెల్లడియగును.

**కవిత్వము:-**

ట్వింకిల్, ట్వింకిల్! లిటిల్ స్టార్!
హౌ ఐ వండర్! హ్వాట్ యు ఆర్!

పసివయస్సులో బాలబాలికలు వల్లె వేసే యీ చరణాన్ని విననివారుండరు. మిరుమిట్లుగొల్పే కాంతులను వెదజల్లే సూర్యచంద్రులుండగా, ఈ మినుకు మినుకుమనే నక్షత్రమే పసి హృదయాన్నెందుకాకర్షించినదని మన కనిపించవచ్చు. "లైక్ ఎ డైమెండ్ ఇన్‌దస్కై!" అవును! మెరిసే వజ్రపుతునకలాగ, అమావాస్యరాత్రులలో నక్షత్రాలు తేజరిల్లుతూ మన కండ్ల ముందు ప్రత్యక్షమౌతాయి.

సూర్యచంద్రులవలె అధిక ప్రతిభావంతులయిన నన్నయ, తిక్కన వంటి కావ్యకవులూ, శ్రీనాథపోతనాదులు, కృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దనలవంటి ప్రబంధకవులెందరో వేమనకు ముందు వెలిసి కీర్తి ప్రతిష్ఠలను గడించియున్నారు. వారిని గౌరవించి వారి కవిత్వధోరణలకు తలలనూపిన పండితప్రకాండుల దృష్టిలో వేమన మినుకు మినుకుమనే నక్షత్రంగానే మిగిలిపోయినాడు.

వేమన ప్రజలభాషలో చక్కని కవిత్వాన్ని చెప్పిన ప్రజాకవి. అతడు పై కవులవలె సంస్కృతభాషయందు కాకలు తీరినవాడు కాదు. డు, ము, వు, లులను చేర్చి యథాతథంగా గాని, లేక అనుకరణలనుగాని, చేసి సంస్కృతభాషను తెనుగులోనికి తెనిగించినవాడు కాదు. కేవలము ప్రజాబాహుళ్యమున పరివ్యాప్తమైన లోకోక్తులు, నానుడులు, ఇతని పద్యములందు విరివిగా గుప్పించినాడు. "రవిగాంచనిచో కవిగాంచునెగదా!" యని వేమన వాక్యము. నిత్యము మన కన్నులయెదుట కానవచ్చు దృశ్యములనే తన కవిత్వమునందు ప్రవేశపెట్టినాడు. పెద్ద పెద్ద వృత్తముల జోలికి పోవక, కేవలము చిన్న చిన్న ఛందస్సులనే వాడినాడతడు. కందము, తేటగీతి, ఆటవెలది ఇతని కవిత్వమునందెక్కువగా గానవచ్చును. అన్నిటికన్నను నాటవెలది యన్న నతనికి మక్కువ యధికమని యనిపించును. సరళమైన భాష, చిన్న చిన్న పదములలో అధికమైన భావమునిల్పి చక్కని యతిప్రాసలతో సుప్రసన్నమై, సుసరళమై, వినువారి మనస్సునకు హత్తుకొనిపోవునట్లుండు కవితాధార కానవచ్చును. ఈతని కవిత్వము ప్రయత్నపూర్వకమైనది కాదు. ఒకరిని అనుసరించినది కాదు. గుండెలోతుల నుండి వెలువడిన కవిత్వమది. యతిప్రాసలాతని ప్రయత్నమక్కర లేకయే వాటి స్థానములందమరి, వీనుల విందుగ వినవచ్చును. ఆటవెలదు లాటలాడుచు మురిపించుచుండును. ఆయన కవిత్వము అమ్మతో మాట్లాడనపుడు నేర్చినట్లుండునేగాని, బడిలో అయ్యవారి దగ్గర నేర్చిన ప్రౌఢ కవిత్వము వలె గోచరించదు. అతని కవిత్వములో జీవమున్నది. ఉపమానములున్నవి. ఉక్తులున్నవి. సుద్దులున్నవి.

సూచనలున్నవి. ఎత్తిపొడుపులున్నవి. ఎగతాళి యున్నది. మంచి మనసున్నది. ఆర్ద్రతయున్నది. లోకోక్తులున్నవి. లోకానుభవమున్నది. వెక్కిరింతయున్నది. వేదసారమెల్ల నెరిగిన వేదాంతమున్నది. జీవితంలో వైరాగ్యభావము పండిన వేమనకు ప్రాపంచిక విషయములపై నెట్టి వ్యామోహమును లేదు. అందుచే నతడు విమర్శించని పద్ధతిగాని, ఖండించని దురాచారముగాని, బోధింపని నీతిగాని లేవనియే చెప్పవచ్చును. పద్యాలలోని భావము అద్దంలోలాగ ప్రతిబింబిస్తుంది. వేమన పద్యాలు ఒకటో, రెండో నోటికి రాని ఆంధ్రులుండరనడం అతిశయోక్తి గాదు. ఆ పద్యాలకు వివరణ, నిఘంటువులవసరం లేదు. తేటతెలుగు పదాలతో ఎంతటి నిరక్షరాస్యుడైన సులభంగా గ్రహించగలుగునట్లుండును.

**విశ్వదాభిరామ వినురవేమ:** విశ్వద యనపేర వెలసిన వేమన వెలయాలు పేరును, స్పర్శవేది విద్యయందు తోడ్పడిన యభిరాముని పేరును జేర్చి విశ్వదాభిరామ యని మకుట మేర్పడినదని కొందరి యభిప్రాయము. కాని యది సరైన వాదము కానేరదు. విశ్వమును, ద=ఇచ్చువాడు, శివుడు. ఆయన మనస్సుకు అభిరాముడు అనగా నచ్చినవాడు అని అర్థములో విశ్వదాభిరామ వినురవేమ అని అర్థము వచ్చునని మరి కొందరి మతము.

ఇంత చక్కని ప్రతిభగల యోగివేమన భాష సంస్కృతభాష ప్రమేయము లేకుండుటచే, పండిత ప్రకాండుల దృష్టి నాకర్షింపలేక, కేవలము సామాన్య ప్రజానీకపు దృక్పథంలోనే నిలిచిపోయినాడు. పైగా నాతడు చేసిన విమర్శలు, సంఘములోని దురాచారములనతడు వెలికి దెచ్చిన పద్ధతియు గూడ నాతనిని పండితుల, శ్రోత్రియుల దృష్టిలో ప్రాపులేకుండ చేసినవి. కందుకూరి వీరేశలింగంగారు వ్రాసిన కవులచరిత్రలో కూడ నీతనికి కవిగా గుర్తింపు రాలేదు. కాని బ్రౌనుదొరకు పూర్వము కొందరు పాశ్చాత్యులు చేసిన కృషి ఫలితముగాను, తదుపరి బ్రౌనుదొర నమితముగా నాకర్షించిన వేమన కవిత్వధోరణి వేమనకును, తద్వారా బ్రౌనుదొరకు గూడ కీర్తి నార్జించిపెట్టినవి. తత్ఫలితంగా మనమందరము కూడ ఆకాశంలో మినుకుమినుకుమంటూ ప్రకాశించినా అతిప్రాముఖ్యము వహించిన అరుంధతీ నక్షత్రమువంటి వేమనను చూసి "లెక్క డైమండ్ ఇన్ ది స్కై" అనుకోకుండా వుండలేము.

**హాస్యము:** వేమన పద్యాలలో అందర్ని ఎక్కువగా ఆకర్షించేది అతని హాస్యము. తనను విమర్శించుచున్నాడని యెరిగి విమర్శింపబడువాడు కూడ యాతని కవిత్వములోని హాస్యమును జూచి "ఆహా!" యని యానందింపజేయుట వేమన తత్త్వము.

హాస్యరచనయందతడు దేవుడనిగాని దయ్యమని గాని, మానవుడనిగాని, వ్యత్యాసమెంచక సున్నితమైన భావములను జూపించి మనస్సును రంజింపజేయుచు వ్రాసియున్నాడు.

గుహలలోన జొచ్చి గురువులను వెదుకంగ
క్రూరమృగమొకండు తారసిలిన
ముక్తి మార్గమదియె ముందుగా జూపురా
విశ్వదాభిరామ వినురవేమ!

మహాత్ములైన గురువులు ఊరియందు దొరకరని, గుహలయందు తపము జేయుచుందురుగాన అచ్చటికిబోయి వెదుకవలెనని యన్న వారి కిచ్చిన సమాధానమిది!

సకలతీర్థములను సకల యజ్ఞములను
దలలు గొరుగకున్న ఫలములేదు
మంత్రజలముకన్న మంగలి జలమెచ్చురా
విశ్వదాభిరామ వినురవేమ!

ఇందు సునిశితమైన హాస్యమున్నది. కొండంతయర్థమును గోరుముద్దలవలె చేసి తినిపించు స్వభావమిది.

తెగిన గాలిపటమువలె స్వతంత్రబుద్ధితో తిరుగు వేమన చేసిన హాస్యము దేవునైనను లెక్కపెట్టలేదు. ఒక్కొక్కమారు తనను తానే మరచి స్వచ్ఛమైన హాస్యములో ఎదుటి వారిని తృప్తిపరచును.

"పాలసాగరమున పవ్వళించువాడు
గొల్లయిండ్ల పాలు కోరనేల?"

యని ప్రశ్నించును. వేరొక సమయముననైననివి పుక్కిటి పురాణములని కొట్టిపారవేయును. కాని ఇప్పుడట్టి యుద్రేకము లేదు. సరసమైన హాస్యమే గోచరించును.

ఎదుటివారి సొమ్ము లెల్లవారికి తీపురా
విశ్వదాభిరామ వినురవేమ!

ఇది విన్నవారెట్టి కృష్ణభక్తులైనా, లేక విష్ణు భక్తులైనా సరే! నవ్వకుండ యుండలేరు. ఇంకొకచోట రాముని వెక్కిరించుచున్నాడు.

కనకమృగము భువిని కలదు లేదనకయె
తరుణి విడిచి పోయె దాశరథియు
తెలివిలేనివాడు దేవుడెట్లాయెరా
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ పద్యం చదివిన వారికి రాముడొక సామాన్య మానవుని వలె భార్యనొంటరిగ విడిచి బంగారు లేడ వెంట పరుగెత్తుటగాన వచ్చును. నిజమే! రాముడు కొంచెము ఆగి ఆలోచించి యుండిన రామాయణగాథ వేరు విధముగా నుండెడిదేమో యను సందేహము రాక మానదు.

వెండికొండ పసిడి కొండయు దనకుండ
దేవుడేలబోయి తిరిపెమెత్తె
దైవబలముగాని తన బల్మి గాదయా!
విశ్వదాభిరామ వినురవేమ!

ప్రపంచములో తక్కిన దేవతలందరి కన్న శివుడు మహదైశ్వర్యవంతుడని పేరు. అట్టి పరమేశ్వరుడు బ్రహ్మశిరస్సును ఖండించిన నేరానికి ఆ బ్రహ్మ కపాలము చేతబూని తిరిపె మెత్తవలసిన పని పట్టినది. అంతటి వానికి కూడ విధిని తప్పించుకొనుటకు సాధ్యము కాలేదు కదా!

**గొప్ప, బీద, లోభిత్వము:** లోభివారన్న వేమనకు వళ్ళుమంట! వారిని తిట్టుటకు సామాన్యముగా నాకటి రెండు మాటలు చెప్పి సరిపెట్టుకొను తత్వమాతనిలో మచ్చుకైనను కానరాదు. విజృంభించి మాటలతో చెండాడ విడచి పెట్టుట కానవచ్చును.

"గొడ్డుటావు బిదుక నుంద గొంపోయిన
పండ్లురాలదన్ను పాలు లేవు
లోభివాని నడుగ లాభంబు లేదయా
విశ్వదాభిరామ వినురవేమ!"

"మేక కుతికబట్టి మెడ చన్ను గుడువుగా
నాకలేల మాను నాశగాక
లోభివాని నడుగ లాభంబు లేదయా
విశ్వదాభిరామ వినురవేమ!"

లోభివాని జంప లోకంబులోపల
మందులేదు వేరె మతము గలదు
పైకమడిగినంత భగ్గున బడిచచ్చు
విశ్వదాభిరామ వినురవేమ!

తివిరి యిసుమున దైలంబు దీయవచ్చు
ఎండమావులందు నీరు ద్రాగవచ్చు
లోభివాని నడుగ లాభంబులేదయా
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ విధంగా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని యుపమానాలు కనవస్తాయి మనకి.

ఇచ్చువాని చెంత నీయనివాడున్న
చచ్చుగాని ఈవి సాగనీడు
కల్పతరువు క్రింద గచ్చ పెట్టున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ!

లోభివానిని దిట్టుటకై వేమన యుపయోగించిన పదములొక్కొక్కపరి చాల కర్ణకఠోరముగ వినవచ్చును. వారిపై నతనికెంత కసి యున్నదో నీ క్రింది పద్యము వలన తేటతెల్లముగ దెలియవచ్చును.

పిసినివాని యింట పీనుగువెడలిన
కట్టెకోలలకును కాసులిచ్చి
వెచ్చమాయెనంచు వెక్కి వెక్కేడ్చురా
విశ్వదాభిరామ వినురవేమ!

**బీదరికము:** పేదవారి యెడల వేమన కపారమైన కారుణ్యమున్నట్లు గానవచ్చును. అందును మాలవారి పై నితనికి గల జాలి, దయార్ద్ర హృదయము నీతని పద్యములందు ప్రస్ఫుటముగా ప్రతిఫలించుచుండును.

వేమనకాలంలో స్త్రీ జన సంఖ్య తక్కువగా యుండెడిదేమో! ఓలినిచ్చి ఆడపిల్లలను పెండ్లాడుట పరిపాటిగా నుండెడిది. ధనవంతులు బహు భార్యానిషేధత్వములేకుండుటచే ఎక్కుమందిని భార్యలుగా దెచ్చుకొన గలుగుచుండెడివారు. కనుకనే వేమన బీదల దుస్థితిజూచి జాలిపడినాడు. అన్నదానమున నితని మనస్సు యార్ద్రత యుదారత వెల్లివిరిసినవి.

అన్నమిడుటకన్న నధిక దానంబుల
నెన్ని చేయనేమి నెన్నబోరు
అన్నమెన్న జీవనాధారమగునయా
విశ్వదాభిరామ వినురవేమ!

దీనికి తోడు కన్యాదానమును గూర్చి వేమన ఇట్లు హెచ్చరించుచున్నాడు.

"దోసకారియైన, దూసరికాడైన
పగతుడైన వేద బాహ్యుడైన
వట్టిలేని పేదవానికీదగునీయ
ధనికునకు నొసంగదగదు వేమ"

కలిమిజూచి యియ్య గాయమిచ్చినట్లు
సమునకియ్య నది సరసతనము
పేదకిచ్చిన మనువు పెనవేసినట్లుండు
విశ్వదాభిరామ వినురవేమ!

అన్నదానము, ధనదానములతో పాటు కన్యాదానము కూడ పేదలకే చేయవలెనని వేమన నొక్కి చెప్పుచున్నాడు. ఇక మాలవారిపై గల నితని యభిమానమును పరికింపుడు

రామనామ పఠనచే వాల్మీకి
పరగబోయడయ్యు బాపడయ్యె
కులము ఘనముగాదు గుణము ఘనమురా
విశ్వదాభిరామ వినురవేమ!

శూద్రయువతి కొడుకు శుద్ధాంతరంగుడై
వేదవిద్యమైన పాదు తెలిసి
బ్రహ్మపదవి గన్న బ్రాహ్మణుడే గదా!
విశ్వదాభిరామ వినురవేమ!

వేదవ్యాసుడు బ్రహ్మసూత్రాలను, భగవద్గీతలను మనకందించిన సంగతి యందరెరిగినదే!

మాలవానినేల మహి మీద నిందింప
నొడల రక్తమాంస మొకటి కాదా?
వానిలోన మెలగువాని కులంబేది?
విశ్వదాభిరామ వినురవేమ!

మాలవాడైనను మరి యాత్మ మీదను
మనసు నిలిపెనేని మాలగాడు
మనసు నిలుపకున్న మహిమీద మాలడు
విశ్వదాభిరామ వినురవేమ!

గాంధీగారి హరిజనోద్ధరణ సిద్ధాంతానికి పునాది ఇచ్చుటనేగాన వచ్చును. దీనికి శ్రీఆదిశంకరుల మనీషాపంచకము కారణమేమో!

**గొప్పవారు:** అనగా ధనికులు. వీరిపై వేమనకెట్టి గౌరవమును లేదు. కేవలము స్వార్థచింతనలో, సుఖభోగములలో నోలలాడుచు, నెవరికి నుపకారము చేయని వీరిని వేమన యొక్క దులుపు దులిపి వదలిపెట్టినాడు.

కులము గలుగువారు గోత్రంబుగలవారు
విద్యచేత విర్రవీగువారు
పసిడిగల్లువాని బానిస కొడుకులు
విశ్వదాభిరామ వినురవేమ!

ఎంత గొప్ప కులమున పుట్టినవాడైన, విద్యావంతుడైన ధనవంతునికి లోబడ నడుచుకొనును. ధనవంతునకు కులము, విద్యయు లేకపోయినను ధనమువల్లనవి తానంతటనవియే వచ్చి చేరుచున్నవి.

పుత్రడిగల్లువాని పుండుబాధయు గూడ
వసుధలోన జాల వార్తకెక్కు
పేదవాని యింట పెండ్లైననెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!

దోసకారియైన దూసరివాడైన
బగతుడైన వేదబాహ్యుడైన
ధనికునెల్లవారు తనియింపుచుందురు
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ రీతి పద్యమిది వరకు పేదవారిని గూర్చి వేమన చెప్పుటలో నుద్దేశ్యము ధనికుని తప్పుల నోర్చినట్లే పేదల తప్పులను కూడ సహింపవలెనను భావమిచట గోచరించును.

**ఉత్తములగు వారి లక్షణములు:** వేమన యుత్తముల పద్ధతి యెట్లుండవలెనో వేయి విధముల వర్ణించియున్నాడు. వారి స్వభావములను చక్కగా చూపించియున్నాడు.

గంగిగోవుపాలు గంటెడైననుచాలు
కడివెడైననేమి ఖరము పాలు
భక్తిగలుగు కూడు పట్టెడైనను జాలు
విశ్వదాభిరామ వినురవేమ!

భక్తిలో, ప్రేమలో పెట్టినది పట్టెడన్నమైనా మనసుకు తృప్తిగలుగుతుంది. మంచివారు ఆదరణలో మాటలాడ వచ్చిన వారిని తృప్తిపరచి పంపుదురు. చంటి పిల్లలకు ఆకలి దీర్చుటకు ఒక గరిటెడైన ఆవుపాలు చాలును. గాడిద పాలు కుండెడు తెచ్చిపెట్టినను ప్రయోజనములేదు కదా!

పందిపిల్లలనీను పదియునైదింటిని
కుంజరంబదీను కొదమ నొకటి
నుత్తమ పురుషుడటులొక్కండు చాలదా
విశ్వదాభిరామ వినురవేమ!

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండుపల్కు చల్లగాను
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడ చూడ రుచుల జాడవేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ!

ఉప్పు, కర్పూరం చూడడానికి ఒకలాగ తెల్లగా కనవచ్చినా వాటి రుచులు, గుణాలు వేరు. (ఇక్కడ అమెరికాలో ఉప్పు, పంచదార ఒక్కలాగే కనిపిస్తాయి. పాపం! సీసాల్లో వున్న ఉప్పు, పంచదార భేదం తెలియక మా అత్తగారెన్ని సార్లో కాఫీలో పంచదారకి బదులు ఉప్పు వేసేసుకునేవారు! కళ్ళజోడు లేకుండా పేర్లు కనబడేవి కావు కాబోలు)

ఉప్పు నీట్లోవేస్తే కరిగి రూపం మారిపోతుంది. నిప్పులో వేస్తే చిటపటలాడుతుంది. కాని కర్పూరం జ్యోతియై వెలుగుతుంది. దానిపై మూకుడు బోర్లిస్తే తిరిగి పలుకులై వెనక్కి వస్తుంది.

సామాన్యుడు ఉప్పువలె నీరైపోగా, ఉత్తముడు ఉన్నత రూపాంతర స్థితిని పొందుచున్నాడు. అందుచేతనే పురుషులలో పుణ్యపురుషులు వేరని అంటున్నాడు. ఇది అతీత మానసిక స్థితిని నందుకొనుటవంటిది.

**మూర్ఖులు:** వేమన సజ్జనులనెంత మెచ్చుకొనియున్నాడో దుర్జనులనంతగా దూషించియున్నాడు. స్వార్థపరత్వము పెరిగి వారు చేయు దుష్కార్యములతనికంతగా రుచించలేదు. సమయము చిక్కినపుడెల్ల విమర్శించుచునే యున్నాడు.

ముఖ్యముగా జన్మము నిచ్చిన తల్లిదండ్రులను గౌరవింపలేక హింసించువారలను దుమ్మెత్తిపోసినాడు.

తల్లిదండ్రులపైన దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టవా, గిట్టవా
విశ్వదాభిరామ వినురవేమ!

ఆలివంకవారాప్త బంధువులైరి
తల్లివంకవారు తగనపాలి
తండ్రివంకవారు దాయాది పగవారు
విశ్వదాభిరామ వినురవేమ!

ఆలిమాటవిని అన్నదమ్ములతోటి
వేరెపోవువాడు వెర్రివాడు
కుక్కతోక బట్టి గోదావరీదునా
విశ్వదాభిరామ వినురవేమ!

మూర్ఖుల స్వభావము నద్దములో ప్రతిబింబించినట్లు చక్కగా వర్ణించియున్నాడు.

తేలునకు నింతెంత తెలియ గొండి విషంబు
ఫణికి నుండు విషంబు పండ్లయందు
తెలివిలేని వాండ్రి దేహమెల్ల విషంబు
విశ్వదాభిరామ వినురవేమ!

అల్పబుద్ధివాని కధికారమిచ్చిన
దొడ్డవారి నెల్ల దొలగగొట్టు
చెప్పుతినెడి కుక్క చెరుకు తీపెరుగునా
విశ్వదాభిరామ వినురవేమ!

అది కారణముల నల్పుడెట్టులెరుగు
చెప్పలేడుగాని తప్పు బట్టు
తోయనేర్చిన కుక్క దొంతులు చేర్చునా
విశ్వదాభిరామ వినురవేమ!

కొండముచ్చు పెండ్లి కోతి పేరంటాలు
మొండివాని హితుడు బండవాడు
దుండగీడునకును గొండెడు దళవాయి
విశ్వదాభిరామ వినురవేమ!

కోతిబట్టి తెచ్చి క్రొత్త పుట్టంబు గట్టి
కొండముచ్చులెల్ల గొలిచినట్లు
నీతిహీనునొద్ద నిర్భాగ్యులుందురు
విశ్వదాభిరామ వినురవేమ!

కులములో నొక్క గుణహీనుడుండిన
కులము చెడును వాని గుణము చేత
ఎలమి చెరుకునందు వెన్ను పుట్టినరీతి
విశ్వదాభిరామ వినురవేమ!

**వేమన నీతులు:** ఈ పై పద్యములన్నియు నొక యెత్తు, వేమన వేదాంతము, నీతులు మరియొక యెత్తు! ప్రపంచతత్త్వమును బాగుగా పరికించి అందరి సారమంతటిని ఒక్క చోట చేర్చి చిన్న, చిన్న వాక్యములలో సుబోధకముగా బోధించిన వేమన భర్తృహరివంటి వారికేమియు తీసిపోడు. ఆధునిక మనస్తత్వ శాస్త్రజ్ఞులు కూడ తలపోయలేని చక్కటి సిద్ధాంతములనెన్నిటినో వేమన ప్రతిపాదించియున్నాడు.

చంపదగినయట్టి శత్రువు తనచేత
జిక్కెనేని కీడు సేయరాదు
పొసగ మేలుచేసి పొమ్మనుటే చాలు
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ వాక్యములు ఏసుక్రీస్తు బోధనలను గుర్తుచేయును. ఎవరైన ఒక చెంపగొట్టినచో రెండవ చెంప చూపుమనునేగాని తిరగబడి కొట్టమనలేదు. ఇది గాంధిమహాత్ముని అహింసా తత్త్వ పద్ధతి. ఈ తత్త్వ మీ పద్యములో గాన వచ్చుచున్నది. సహన శక్తిని పెంపు చేయుచున్నదీ పద్యము.

అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెమైయుండుటెల్ల కొదవుగాదు
కొండ యద్దంబునందు కొంచెమై దోచదా
విశ్వదాభిరామ వినురవేమ!

సమయము తనదిగానపుడు అణకువతో, ఓర్మితో జనులుండుట శ్రేయస్కరము.

తప్పులెన్నువారు తండోపతండంబు
ఉర్వి జనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా
విశ్వదాభిరామ వినురవేమ!

ఒక వేలు నువ్వు ఒకరి వేపు చూపిస్తూ వారి తప్పులెన్నుతున్నావు! కాని మూడు వేళ్ళు మడచి నీ వైపు చూపిస్తున్నాయి సుమా! అంటే నువ్వు ఇతరుల తప్పులు వెదకడానికి ఒక వేలెత్తితే, నీ తప్పులు నీలో నుండి మూడు రెట్లు బైటికి వస్తున్నాయి. ఇది శ్రీ సత్యసాయి బాబా గారి హెచ్చరిక!

నీటిలోని మొసలి నిగిడి యేనుగ బట్టు
బైట కుక్క చేత భంగపడును
స్థానబలిమియేకాని తన బలిమి కాదయా
విశ్వదాభిరామ వినురవేమ!

ఇందాకటి అనువుగాని చోట వలెనే, స్థానబలమెరిగి ప్రవర్తించవలెనని హెచ్చరించుచున్నాడు.

ఆత్మశుద్ధిలేని యాచారమదియేల
భాండశుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధిలేని శివపూజలేలయా
విశ్వదాభిరామ వినురవేమ!

చిత్తశుద్ధి, ఏకాగ్రత ఎంత అవసరమో చెప్పుచున్నాడు. ఇటు వంటిదే మరొక పద్యం చూడండి.

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనంబున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

శమదమాది సాధన సంపత్తిని గురించి యతనికి బాగుగా తెలిసియుండ వచ్చునని ఈ పద్యములను చూసిన వారి కనిపించకపోదు.

మేడపండు జూడ మేలిమైయుండును
పొట్ట విచ్చి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింక మీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ!

ధైర్యవంతులు కాని వారిని వేమన దెప్పి పొడిచినాడు. అద్వైత మార్గానువర్తియైన వేమన భయమన్నది యెరుగడు.

**వేమన వేదాంతం:** వేమన యనుసరించినది పూర్తి యద్వైతమత సిద్ధాంతమే. అందునను నతనిది శ్రీ శంకరాద్వైతము. న+ద్వైతము. అనగా రెండుగానిది యని యర్థము. బ్రహ్మమును, జగత్తును, మాయాప్రభావముల రెండుగా గోచరించుచున్నవేగాని వాస్తవానికి అవి రెండుగావు. రెండును నొక్కటే. "రజ్జుసర్ప భ్రాంతివలె" అనగా చీకటిలో త్రాడుపై "పాము" అను భావమారోపింపబడుచున్నది. కాని వెలుతురు రాగానే అది "పాము" అను భావము తొలగిపోయి "త్రాడు" అను విషయము స్పష్టమగుచున్నది. వెనువెంటనే పామను భ్రాంతియు, దానికి సంబంధించిన భయము తొలగిపోవుచున్నది. ఈ విధముగనే జ్ఞానముదయింపగనే మాయ విచ్ఛిన్నమై బ్రహ్మముపై నారోపింపబడి నిజమని భ్రమింపజేయు జగత్తు యొక్క మిథ్యాతత్త్వము తొలగిపోయి, అంతటను నా బ్రహ్మతత్త్వమే సాక్షాత్కరించును. ఇట్లు సర్వత్ర వ్యాపించిన పరబ్రహ్మతత్వము నెరిగిన జ్ఞానికి, రాగద్వేషాదులు, తదితర గుణములేవియు నంటజాలవు. ఏలన అతడు తనలో నున్న ఆ పర బ్రహ్మతత్త్వమునే అంతట దర్శించుచుండును గనుక. ఇట్టి వాడిక తిరిగి అజ్ఞానమునకు లోబడడు. సర్వత్ర సమదర్శిగావున జీవన్ముక్తుడగుచున్నాడు.

లంబికా శివయోగి శిష్యుడైన వేమన, రాజయోగము నభ్యసించిన మహాయోగి. కావుననే అతని వేదాంతోపదేశములు శ్రీ ఆది శంకరులవలె, అనుభవజ్ఞతనిండి, వెన్నుదట్టి హెచ్చరించుచున్నవి.

"ఏకం సద్విప్రాబహుధావదంతి" అన్నిటను వ్యాపించి, పెక్కు రూపములలో కనిపించు ఆ పరబ్రహ్మమొక్కటే! నిత్యుడు, నిరాకారుడు, నిత్యానందుడునగు నాతడొక్కడే అన్నిటను వ్యాపించియున్నాడు.

పసుల వన్నె వేరు పాలెల్ల నొక్కటి
పుష్ప జాతి వేరు పూజయొక్కటి
దర్శనంబులారు దైవంబు నొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ!

పని తొడవులు వేరు బంగారమొక్కటి
పలుఘటములు వేరు ప్రాణమొక్కటి
యరయ తిండ్లు వేరా కలిమొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ విధముగా నంతటను వ్యాపించి యున్న పరబ్రహ్మ మొక్కటే! దానికి సాటివచ్చున దేదియు లేదని స్పష్టముగా "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" యను వాక్యమును బలపరచుచున్నాడు.

బయలందే సర్వము బుట్టును
బయలందే లీనమగును, బ్రహ్మంబనగా
బయలని మదిలో దెలిసిన
బయలందే ముక్తి బట్టబయలగు వేమా!

ఇందు నిరాకారుడు, నిర్గుణుడునైన పర బ్రహ్మతత్వమును చక్కగ విశదీకరించి యున్నాడు.

మంటికుండ వంటి మాయాశరీరంబు
చచ్చు నెన్నడైన చావదాత్మ
ఘటములెన్నియైన గగన మొక్కటియే గదా
విశ్వదాభిరామ వినురవేమ!

మట్టిపాత్రలయందు వ్యాపించియున్న ఆకాశము పాత్ర పగిలినంతనే బయటి ఆకాశములో నేకమై పోవుచున్నది. కేవలము ఘట భేదమేగాని అందు వ్యాపించియున్న ఆకాశమంతయు నొక్కటే గదా! అట్లే జీవులందరి యందు శరీర భేదమేగాని యాత్మరూపమై వెలసిన ఆ పరబ్రహ్మమొక్కటే గదా! కావుననే యజ్ఞయాగదుల పేరు పెట్టి పశువులను జంపువారినిట్లు హెచ్చరించుచున్నాడు.

జీవి జీవి జంప శివుని జంపుటయగు
జీవు దరసి తెలియ శివుడు కాడ
భావమందు వేగ పరికించిచూడుము
విశ్వదాభిరామ వినురవేమ!

ఇట్టి జీవకారుణ్యము మాలల యెడ కూడ నాతడు ప్రదర్శించుట ఇదివరలో మనము చూసియున్నాము.

వేదసార మెల్ల వెదకి తా జూచియు
లీనమైన బ్రహ్మరీతి దెలిసి
పరము గనెడివాడు పరమాత్ముడగునయా
విశ్వదాభిరామ వినురవేమ!

ఇట్టి చక్కని సిద్ధాంతములెన్నియో మన ప్రాచీన ఋషులు ప్రతిపాదించి యున్నప్పటికీ మనుజులు మతము పేరిట కలహించుట చూసి వేమన యిట్లు విమర్శించుచున్నాడు.

మర్మమెరుగలేక మతములు గల్పించి
యుర్వి జనులు దుఃఖమొందుచుండ్రు
గాజుటింటి కుక్క కలవరపడు రీతి
విశ్వదాభిరామ వినురవేమ!

గదిలో చుట్టూ వ్యాపించియున్న యద్దములలో తన ప్రతిబింబమును జూచిన శునకము, అవి లెక్కకు మిక్కిలిగా గాన వచ్చుచున్న కుక్కలే యని యనుకొని, వానిపై తిరగబడి యరచి మొత్తుకొనును. అటులనే జనులు ఒకే పరబ్రహ్మ స్వరూపమునకు పద యర్థములను, మతములను గల్పించి, వారిలో వారు వివాదములను పెంచుకొను చున్నారు. వేమన భావములలో శ్రీ ఆది శంకరుల పోకడలెన్నియో గానవచ్చుచున్నవి.

బాల్యమందు శివుని పరికింపగాలేరు
యౌవ్వనంబునందు నరయలేరు
ముదిమియందు గూడ మానమేగందురు
విశ్వదాభిరామ వినురవేమ!

ఇది భజగోవింద శ్లోకమునందలి "బాలస్తావత్ క్రీడాసక్తః" యను శ్లోకార్థమును ప్రతిబింబింప జేయుచున్నది.

విత్తహీనమైన వేళలందును తల్లి
తన యులాలు సుహృదులనెడి వార
లెల్ల శత్రులగుదురెంతైన నిజమిది
విశ్వదాభిరామ వినురవేమ!

ఇట్టి భావము శంకరుల "యావద్విత్తోపార్జన సక్తః" యను శ్లోకార్థమున స్ఫురించును. అందుకనే వేమన ఇట్లు హెచ్చరించుచున్నాడు.

తిరిగి వచ్చు వేళ మరలిపోయెడు వేళ
వెంటదేరు ధనము వెంటరాదు
తానెటకు జనునో ధనమెందు బోవునో
విశ్వదాభిరామ వినురవేమ!

ఇది "మూఢ జహీహి ధనాగమ తృష్ణాం" అను శ్లోకార్థమును తలపింపజేయుచున్నది.

తనువు విడిచి తాను దరలిపోయెడు వేళ
తనదు భార్య సుతులు తగినవార
లొక్కరైన నేగ రుసురు మాత్రమె గాని
విశ్వదాభిరామ వినురవేమ!

ఈ యర్థము మనకు శ్రీ శంకరుల భజగోవిందమున "కాతే కాంత కస్తే పుత్రః" యను శ్లోకమునందు స్ఫురించుచున్నది.

అంగమెల్ల వదలి యటు దంతములు నూడి
తనువు ముదిమి చేత దరచువడక
ముప్పుదిప్పలు పడి మోహము విడువడు
విశ్వదాభిరామ వినురవేమ!

శ్రీ శంకరుల భజగోవిందమున "అంగం గళితం" అను శ్లోక యర్థమున కది సమానముగా నున్నది.

జననమునకు మున్ను జనని గర్భములోన
మునుపు జేసినట్టి ముష్కరంబు
ననుభవించి యునికి నాశను విడువరు
విశ్వదాభిరామ వినురవేమ!

శ్రీ శంకరులు జన్మరాహిత్యమును బొందుమని హెచ్చరించు "పునరపి జననం, పునరపి మరణం" యను శ్లోకార్థము పై పద్యమున ప్రతిబింబించుట కాననగును.

నీళ్ళ మీద మొగ్గ నిలిచినయపుడు
తెళ్ళు వచ్చి వేగ తాకుగాదె?
విడిడి కుండ కింత విశ్రాంతి యేలరా?
విశ్వదాభిరామ వినురవేమ!

నీటపై నిలిచిన బుద్బుదము కెరటపు తాకిడికి విచ్చిపోవు చున్నది. అట్టి క్షణ భంగురమైన ఈ జీవితముపై జీవికి వ్యామోహము తీరుటలేదు. "నళినీ దళగత జలమతి తరళ" మ్మను శ్లోకార్థమున కిది ప్రతిధ్వనియై యొప్పుచున్నది.

పుట్టువారలెవరు పుట్టకుందురెవరు
పుట్టి గిట్టనట్టి పురుషులెవరు
పుట్టి పుట్టనట్టి బోధింపు చూదరా
విశ్వదాభిరామ వినురవేమ!

జీవి జనన మరణాది విషవలయమున జిక్కి పరితపించు చుండును. అట్టి యవస్థను దాటు నుపాయమాలోచింపవలెనని వేమన యుద్బోధించుచున్నాడు.

కాలునికి జిక్కి కక్కస పడనేల
మేలుగాను గురుని మెప్పున వడసి
పాలు మాలకుండ పరమార్థమందును
విశ్వదాభిరామ వినురవేమ!

ఉత్తముడైన గురువు దరిజేరి ముక్తి మార్గాన్వేషణకై ప్రయత్నించి ఈ జనన మరణాదికమైన సంసారాదికముల నుండి తరింపుమని హెచ్చరించుచున్నాడు.

రాజయోగమునను రాజత్వమును బొంది
రాజరాజు దొడ్డరాజనగ
రాజయోగమునని రాజశేఖరుడాయె
విశ్వదాభిరామ వినురవేమ!

గురువు ననుగ్రహమున సాధన చేసి రాజయోగమునుబొందినవాడు రాజాధిరాజుల కన్న మిన్నయగును. కుబేరుని కన్న నైశ్వర్యవంతుడగును. (వ్యామోహముల నశించిన పిమ్మట నతడు రాజు కన్న, మిక్కిలియైశ్వర్యవంతునికన్న కూడ సుఖమనుభవించును.) ఈశ్వరుడే రాజయోగ సిద్ధి బొందుట చేతనే రాజశేఖరుడని పిలువబడుచున్నాడు. ఇట్టి మహోన్నత స్థితని సంపాదించినవారు ముక్తిని వడయుచున్నారు.

పసరు మినుము సోకి బంగారమయినట్లు
కప్పురంబు జ్యోతి గలసినట్లు
పుష్పమందు తావి పొసగి నట్టుల ముక్తి
విశ్వదాభిరామ వినురవేమ!

ఆత్మజ్యోతి పరంజ్యోతిలో లీనమగు రీతి నెట్లు మనస్సుకు హత్తుకొని పోవునట్లు చిత్రీకరించియున్నాడు. అద్వైతమత సారాన్నంతటిని అతి సులభతరమైన వాక్యములలో యిమిడ్చ ప్రచారం చేసిన వేమన చివరకు కడప మండలంలోని పామూరు కొండలలో ఒక గుహలో ప్రవేశించి సిద్ధినిబొందినాడు.

వేమన ఇప్పటికి తెలుగువారి గుండెలలో నిలిచి మన జీవితాలలో ఏదో విధంగా జ్ఞాపకానికి వస్తూనే వుంటాడు. ఆయన గురించి తెలియని వారైనా, తెలిసిన వారైనా గర్వంగా "మా వాడు" అని చెప్పుకొనదగిన పద్యాలు వేమన చెప్పినవి వేదమై కలకాలం మన వీనుల్లో ప్రతిధ్వనిస్తూనే వుంటాయి.


More people count on
Metropolitan in more ways,

Life* - Health* - Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

**Chetan Wattamwar**
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.





## విఘ్నేశ్వర ప్రాశస్త్యం (పద్యకవిత)

శా. శ్రీమత్సిద్ధి వినాయకా! గజముఖా!
శ్రీమత్కృపాసాగరా!
శ్రీమద్బుద్ధి వినాయకా!సురనుతా!
శ్రేయోత్మకా! రక్షకా!
ధీమంత ప్రకటోజ్జ్వల జ్వలిత సం
దీప్త క్రియాశీలకా!
సామాన్యుల్ ఫలితమ్ము నొందునటులున్
సంధింపుమా దీవెనల్.

శా. కావ్యస్ఫూర్తి డలిర్పగోరెదరు నీ
కారుణ్య సాకారమున్
శ్రావ్యస్ఫూర్తిని పొందగోరెదరు నీ
సౌశీల్య భాస్వంతమున్
భవ్యత్కీర్తి భరింపవేడెదరు నీ
ప్రాకాయ ధీమంతమున్
కావ్యోత్కర్షులు, పండితుల్, గుణనిధుల్
గాన క్రియాసాధకుల్!

శా. విద్యాసక్తులు నిన్ను గొల్చి కడు
సద్విద్యా సుధాపూర్ణులై
సద్యస్ఫూర్తి, విశాలభావనలు వి
శ్వాస క్రియా శోభనల్
హృద్యంబౌ మధురాతి భాషణలు సా
హిత్యంపు సాహిత్యముల్
ఆద్యంతమ్ములు పొందగోరెదరు నీ
వాశీస్సులందింపగన్.

— శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

# దారిన పోయే దానయ్య

– ఎం.ఎస్. ప్రకాశరావు, Matawan, NJ

పెనంమీద పెసరట్టు కాస్తా నల్లగా మాడిపోయింది. శాంత అది గమనించలేదు. అసలు ఏదీ కూడా గమనించే స్థితిలో లేదామె. నిజానికామె మనస్సెక్కడో వుంది.

'అమ్మా! పెసరట్టు మాడిపోతోంది', అని పదేళ్ళ కొడుకు ప్రశాంత్ కేక వేశాడు. వాడు నెమ్మదిగానే హెచ్చరిక చేశాడు. అయితే, ఆ సమయంలో శాంత వున్న పరిస్థితికి అది గావుకేకలా వినిపించింది, ఒక్కసారి వులిక్కి పడిందామె.

'ఏమిటా గావు కేకలు, నెమ్మదిగా చెప్పి ఏడవలేవూ?' అని విసుక్కుంటూ, పెనాన్ని గేస్ మీద నుంచి దింపేసి, 'ఈ రోజుకి బ్రేక్‌ఫాస్టు సిరియల్స్ తిని వెళ్ళండి బాబూ, నన్ను చంపక' చీర కొంగుతో చేతులు తుడుచుకుంటూ లివింగ్ రూములో సోఫాలో కూలబడింది. అది వుదయం ఎనిమిది గంటల సమయం. భర్త, పిల్లలూ ఆఫీసులకి, స్కూళ్ళకి వెళ్ళే హడావిడి సమయం. గృహిణులు అష్టావధానం చేసే అత్యవసర పరిస్థితి, అంటే ఎమర్జన్సీ సమయం. సిరియల్స్‌ని బ్రేక్‌ఫాస్టుగా తిని వెళ్ళడం అమెరికాలో ఆనవాయితే. అయితే డాక్టరు ఎ.ఆర్.వడియాల, ఉరఫ్ అప్పలరాజు వడియాల ఇంట్లో మాత్రం అటువంటి సాంప్రదాయం రాలేదు, అమెరికాకి వచ్చి రెండు దశాబ్దాలు దాటినా. 'సిరియల్‌సా? యాక్కు. అవంటే నాకు డోకు' అంటాడు అప్పల రాజు. అమెరికాలోనే పుట్టి పెరుగుతున్న వాళ్ళ పిల్లలిద్దరూ, పదేళ్ళ ప్రశాంత్, పదునాలుగేళ్ళ ప్రమీల తండ్రికి వంత పాడతారు. కాని అది వాళ్ళ తప్పు కాదు. మన దేశానికి మన సాంప్రదాయానికి పిల్లలెక్కడ దూరమయిపోతారోనని శాంత, అప్పలరాజు వీళ్ళకి రోజూ తమ చిన్ననాటి రుచులు అభి రుచులు మొదలయిన వాటి గురించి వల్లె వేస్తూనే వుంటారు. శాంత ఉత్తమ గృహిణి. వంటలలో దిట్ట. పేరుకు తగ్గట్టు సహనమెక్కువ. అందుచేత అలసట అనుకోకుండా రోజు ఇడ్లీ, దోశ, పెసరట్టు వగయిరాలని బ్రేక్‌ఫాస్టుకి చేస్తూ వుంటుంది. దాంతో డోకులన్నా, యాక్కులన్నా అప్పల రాజు ఆటలు సాగాయి.

ఆవకాయ, అల్లప్పచ్చడి ప్లేటులో వేసుకుని పెసరట్లు కాసుకుని కూర్చున్న అప్పలరాజుకి, శాంత సిరియల్స్ తినండనే సరికి వేదన పఠనం మధ్యలో బూతు మాటలు వినిపించినట్లు వళ్ళంతా తేళ్ళూ జెర్రెలూ పాకేయి. అతనికి శాంత వరసేం నచ్చలేదు.

'అయినా ఏమిటె నీ సమస్య? వారం రోజుల్నించి చూస్తున్నా, ఇదే వరస?' అని విసుక్కున్నాడు.

'అవునండి, పాపం ఆ ముసలాయన అప్పుడే పది రోజులయింది. ఇటు రావడం లేదు. రోజూ సాయంకాలం అయిదయే సరికి ఠంచన్‌గా గతి తప్పని గడియారం లాగ మన సైడ్ వాక్ మీద నడుస్తూ వెళ్ళేవాడు. పాపం! ఏ జబ్బు పడ్డాడో, ఏమయ్యాడో' అంది శాంత బాధగా.

'ఛీ, ఛీ, ఎవడో దారిన పోయే దానయ్య గాడి కోసం మా ప్రాణాలు తీసేస్తున్నావు!' అంటూ కోపంగా లేచాడు. ఈ లోపున కూతురు తండ్రి కోసం రెండు పెసరట్లని తనే వేసి తీసుకుని వచ్చింది.

'వెధవ పెసరట్లు నాకేమీ వద్దు. వాటి కోసం మొహం వాచితేను. వాటిని తీసుకెళ్ళి మీ అమ్మను తినమను.' దూకుడుగా వెళ్ళిపోయాడు అప్పల రాజు. తరవాత పిల్లలిద్దరూ తల్లికి బై బై చెప్పేసి స్కూళ్ళకి వెళ్ళిపోయారు.

ఇంట్లో అంతా నిశ్శబ్దం ఆవరించింది. భర్త వదిలేసిన పెసరట్లు తనని వెక్కిరిస్తున్నాయనిపించింది శాంతకి. భర్త మాటలలో నిజముందనిపించింది. ఆ ముసలాయన నిజానికి దారిన పోయే దానయ్యే. ఆయనెవరో తనకి తెలియదు. మూడు నెలల క్రితం మొదటి సారి చూసిందాయన్ని. రోజులాగ సాయంకాలం అయిదు గంటలకి పిల్లలకోసం ఎదురు చూస్తూ బయట కిటికీ దగ్గర నించుంది. వాళ్ళది తెలుగు పరిభాషలో లంకంత కొంప. ఆరు బెడ్ రూములూ, నాలుగు బాత్ రూములూ వున్నాయి (వీళ్ళా యింటిని కొనడానికి ముఖ్య కారణం అన్ని బాత్‌రూములు వుండడమేనని అప్పల రాజు అప్పుడప్పుడు జోక్ చేస్తూ వుంటాడు.) వీటికి తోడు క్రింద బేస్‌మెంటు. ఇంటి వెనుక అడివంత ఖాళీ స్థలం. దాంట్లో వో స్విమ్మింగ్ పూలు. స్విమ్మింగ్ పూల్‌ని పూరికే స్టేటస్ సింబలుగా వుంచుకున్నారు. దాన్నెవరూ వాడరు. అప్పలరాజయితే నిక్కరేసుకోడానికే చచ్చే సిగ్గు పడతాడు. ఇంక స్విమ్మింగేం చేస్తాడు? పిల్లలు కూడా అలానే తయారయారు. ఇంటి ముందు పచ్చని లాన్. దాన్నంటుకుని నల్ల త్రాచులాగ నిగనిగలాడుతూ మెలికలు తిరుగుతూ పోయే చక్కని రోడ్డునంటె, తమ లాన్ గుండా పోయే చక్కని రోడ్డు. ఆ రోడ్డునంటె, తమ లాన్‌గుండా పోయే సిమెంట్ సైడ్‌వాక్.

పిల్లలిప్పుడిప్పుడే పెద్దవాళ్ళవుతున్నారు. అమెరికాలో అంతా బాగానే వుంది కాని, పిల్లల్ని విచ్చల విడిగా వదిలేయడం శాంతకి నచ్చలేదు. కూతురెలా తయారవుతుందోనని వొకవైపు బెంగ. 'ఆడపిల్ల అంటే గుండెల మీద కుంపటి' అంటూండేది వాళ్ళ మామ్మ. శాంతకి పదహారేళ్ళ వయస్సు వచ్చిన దగ్గర నుండి పెళ్ళి చేయమని గొడవ చేసేదావిడ. తండ్రి మాత్రం అదుగో, ఇదుగోనంటూ తలాయించి, శాంతకి ఇరవైయ్యేళ్ళు నిండాక, అమెరికాలో పి.హెచ్.డి. చేస్తున్న అప్పలరాజుకిచ్చి చేశాడు. అతని విద్యార్థి దశలోనే తనూ అమెరికా వచ్చింది. చదువవగానే దేశం వెళ్ళిపోదామనుకున్నారు. పోనీ రెండు, మూడేళ్ళిక్కడ ఉద్యోగం చేసి, నాలుగు రాళ్ళు వెనక వేసికుని అప్పుడు వెడితే బాగుంటుందేమోననుకున్నారు. ఇంకో రెండేళ్ళలో దేశం వెళ్ళిపోవాలనుకుంటూనే ఇరవై ఏళ్ళు అమెరికోలో గడిపేశారు. వాళ్ళు చదువు కాగానే ఎప్పుడయితే తిరిగి రాలేదో అప్పుడే అన్నాడు శాంత మేనమామ. 'గోవిందా గోవింద. ఇంకో ఆలఅ' అన్నాడు. అంటే 'ఆణి ముత్యం అమెరికాకి అతుక్కు పోయింది' అని విడమర్చి చెప్పాడు. శాంత కూడా మొదట్లో చిన్న చిన్న వుద్యోగాలు చేసేది. కాని పిల్లలు పుట్టాక మానేసింది. తన ప్రాణాలన్నీ వాళ్ళమీదే పెట్టుకుని కూర్చుంది. పుట్టింటిలో పూజా పునస్కారాలు చేసే అలవాటు లేకపోయినా ఇక్కడికి వచ్చి తను పూజలు మొదలు పెట్టింది శాంత 'కోరి భజింతును గోవిందుని మది' అని భజనలూ, పాటలూ పాడితే, అప్పలరాజు 'కోరి భజింతనూ గోంగూర పచ్చడి' అంటూ మొత్తానికి పిల్లలకి అభిరుచులు, రుచులూ కూడా స్వదేశ సాంప్రదాయాలకి సమీపంలో వుండేలా చూసుకున్నారు. తమాషా ఏమిటంటే అప్పలరాజు దేశంలో వున్నప్పుడెప్పుడూ ఆవకాయలూ, గోంగూరలూ ముట్టుకునే వాడు కాదు. 'అయ్యబాబోయ్, కారం చచ్చినా ముట్టుకోన'ని చాలా గొప్పగా చెప్పుకునే వాడు. పిల్లలు స్కూళ్ళనుండి వచ్చే సమయానికి శాంత కాలుగాలిన పిల్లిలాగ కిటికీలోంచి అలా బయటకి చూస్తూ గిరగిర తిరుగుతూ వుంటుంది.

ఆవిధంగా ఒకనాడు కనిపించాడా ముసలాయన, సైడ్ వాక్ మీద నడుస్తూ. తరవాత రోజూ చూసేది అదే సమయానికి. 'దేశీ లాగున్నాడే' అన్నారు పిల్లలు. ఆయన సన్నంగా నిఠారుగా మంచి హుందాగా వున్నాడు. పచ్చని మేని ఛాయ, నెరిసి పోయి వత్తయిన జుట్టు. ఆయన్ని చూసినప్పుడల్లా తండ్రి గుర్తు వచ్చేవాడు. ఈయనకి ఇంచుమించు తన తండ్రి వయస్సే వుంటుంది. తండ్రి కూడా ఇలాగే పచ్చగా సన్నగా వుంటాడు. ఎటొచ్చి తండ్రిది బట్టతల, స్వగ్రామంలో వొంటరిగా చేతులు కాల్చుకుంటూ తిన్ననాడు తింటూ లేనినాడు ఇన్ని మంచినీళ్ళు తాగి కాలక్షేపం చేస్తున్నాడు. శాంత అన్న రామ్మూర్తి వున్నాడు దేశంలోనే. అయితే ఎక్కడో నాగాలేండ్‌లో ఏదో చిన్న వుద్యోగం చేస్తున్నాడు. అవసరం వచ్చి స్వగ్రామం రావాలంటే ప్రయాణానికే మూడు రోజులు పడుతుంది. తండ్రి అక్కడ అసలుండలేడు. రెండేళ్ళ క్రితం శాంత ఇండియా వెళ్ళినప్పుడు తండ్రిని నిలేసింది, ఎంతకాలమిలా

వొంటరిగా అవస్థ పడుతుంటావని 'ఏముందే? ఇది వచ్చే కాలమా, పోయే కాలమా? ఎప్పుడో ఇలా వాగుతూ, నవ్వుతూ టపా కట్టేస్తాను' అని నవ్వాడు. ఇప్పటికీ అలా జోకులు వేస్తూనే వుంటాడు. ఏది సీరియస్‌గా తీసుకోడు. శాంతకి తండ్రి దగ్గర బాగా చనువు. అందుచేత 'ఆ టపా కట్టేదేదో లక్షణంగా కట్టచ్చుగా, మా దగ్గరుంటే?' తండ్రి, కూతుళ్ళిద్దరూ వొకరికొకరు అర్థం చేసుకుని నవ్వేశారు. అయితే ఆ సమయంలో అక్కడ నరసింహం తాత కూడా వున్నాడెందుకో 'ఏమిటా వాగుడు? పెద్ద వాళ్ళతో అలాగేనా మాటలాడేది?' అని తనని చీవాట్లు పెట్టాడు.

ఆయనని తన బంధుకోటిలో పిన్నలు, పెద్దలు అందరూ నరసింహం తాత అనే పిలుస్తారు. ఆయన భార్యని రాములు పిన్ని అంటారు. అసలు చుట్టరికమేమిటో తెలియదు. కాని నరసింహం తాత చాలా గడుసువాడని పేరు. ఆయనకి అయిదుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళూను. పెద్ద పిల్లలందరికీ పెద్ద చదువులే చెప్పించాడు. అయితే ఆఖరివాడు శంకరాన్ని మాత్రం హైస్కూలు చదువుతో ఆపించేసి, వూళ్ళో భూములును చూసుకోడీనికి వుంచేశాడు. శంకరం మొదట్లో మొత్తుకున్నాడు తనూ పై చదువులు చదివి పట్నానికి పోతానని. నరసింహం తాత ససేమిరా అన్నాడు. ఇప్పుడు నరసింహం తాత, రాములు పిన్ని, శంకరం కుటుంబం అంత పల్లెటూరిలోనే వుంటున్నారు. మిగతా పిల్లలు విదేశాలలో కొందరూ, దేశం నలుమూలలా మరి కొందరూ చెదిరిపోయారు. 'శంకరాన్నిక్కడ కట్టి పడేశాను కాబట్టి సరి పోయింది. లేకపోతే మా పనీ ఆ గోపాలంగాడి బ్రతుకయిపోయేది.' అంటాడాయన.

గోపాలమంటే శాంత తండ్రికి రెండో, మూడో వేళ్ళ విడిచిన తమ్ముడు. ఆయనకీ ముగ్గురు కొడుకులు, ఇద్దరు కాతుళ్ళు. గవర్నమెంట్‌లో పని చేశాడు. వొంటి చేయి జీతమే అవడంతో ఎక్కువ డబ్బేం చేసుకోలేదు. కూతుళ్ళకి బాగా డబ్బు ఖర్చు పెట్టి పెద్ద సంబంధాలు చేశాడు. కొడుకులు పెద్ద చదువులు లేకపాయినా చిన్న ఉద్యోగాలు చేసికుంటూ వాళ్ళ బ్రతుకులు వాళ్ళు బ్రతుకుతున్నారు. గోపాలం రిటైరయిన తరువాత తనూ, భార్యా ఎక్కడ వుండాలి అనే సమస్య వచ్చింది. 'నీ దగ్గరంటే నీ దగ్గర' అంటూ కొడుకులు ఒకళ్ళకొకళ్ళు చూపించుకునే వారు. పైగా స్వగ్రామంలో వున్న స్వంత ఇల్లు కాస్తా అమ్మించేసి హైదరాబాదులో ముగ్గురూ మూడు అపార్టుమెంటులు కొనుక్కున్నారు. 'మీకా ఇల్లెందుకు, ఇక్కడ మా దగ్గర వుండచ్చు కదా' అని చెప్పి తీరా అది అమ్మేశాక వాళ్ళు ప్లేటు ఫిరాయించారు. దాంతో వాళ్ళకి వుండడానికి ఇల్లు కూడా లేకుండా పోయింది. కూతుళ్ళిద్దరు వీళ్ళని తమ దగ్గర వుండమని పిలిచారు, కాని కూతురు ఇంట్లో వుండడం భారతీయ సాంప్రదాయం కాదు. నలుగురూ నవ్వుతారని గోపాలం భయం. ఈ బాధ పడలేక గోపాలం, భార్య హైదరాబాదు వూరు చివరున్న వృద్ధాశ్రమంలో జేరిపోయి అక్కడ తన పెన్‌షెన్‌తో కాలక్షేపం చేద్దామనుకున్నాడు. అంతవరకూ బాగానే వుంది. కాని అదే వూళ్ళో కొడుకులు వుంటూ వీళ్ళే దిక్కూ లేనట్లు వృద్ధాశ్రమంలో వుంటే కొడుకులకి నామోషీ అనిపించింది. దాంతో దెబ్బలాడి వాళ్ళని బయటకి తీసుకుని వచ్చేశారు కొడుకులు ముగ్గురూను. గోపాలం బ్రతుకు రెంటికి చెడ్డ రేవడయింది. 'మా దగ్గరవుంటే బాగానే వుంటుంది. అయితే మా దగ్గర వున్న దగ్గర నుండి అన్నిట్లోనూ వేలు పెడుతూ వుంటారు. దాంతో విసుగొస్తుంది' అంటూ కోడళ్ళు ముగ్గురూ శాంతతో మొర పెట్టుకున్నారు ఎక్కడో పెళ్ళిలో కలసి నప్పుడు.

ఇంతలో టెలిఫోను మ్రోగింది. శాంత హడావిడిగా తీసింది. అది కాస్తా జంక్ కాల్. ఫోను ఠపీమని పెట్టేసి టైమ్ చూసింది. పదయింది. మనసేం బాగా లేదు. తనకీ ఏమి తినాలనిపించలేదు. దాంతో వంట ప్రయత్నం చేయలేదు. పోనీ పిల్లల గదులయినా సర్దుదామని లేచి ప్రమీల గదిలోకి వెళ్ళింది. ఎదురుగుండా మైకెల్ జాక్సన్ పోస్టరు దెయ్యంలా కలబడింది. ఆ పోస్టరు చూస్తే బృహన్నల గుర్తుకొచ్చాడు తనకి. ఇంకో గోడమీద వాడెవడో, అమెరికన్ ఫుట్‌బాల్ ఆటగాడి పోస్టరు. ఘటోత్కచుడిలా వున్నాడు. ఇంకో చిన్న పోస్టరు తబలాని పేల్చేస్తూ జాకీరు హుస్సేనుది. 'అబ్బ! ఈ కాలం ఆడపిల్లలు!' అనుకుంది శాంత. గుండెమీద కుంపటి కొంచెం వేడిగా అనిపించింది. గది సర్దుతూవుంటే నేలమీద చిందరవందరగా పడివున్న ఆడియో కేసెట్లు కనబడ్డాయి. ఒక్కొక్కటీ తీసి చూసింది. అన్నీ పాప్ సంగీతం, రాక్ సంగీతం. వాటి మధ్యలో హఠాత్తుగా ఎం.ఎస్.సుబ్బలక్ష్మి విష్ణు సహస్రనామం కేసెట్ కనిపించింది. బాల మురళీ కృష్ణ అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు, చిట్టిబాబు వీణ, రవి శంకర్ సితార్‌లాంటివి డజను దాకా కనబడ్డాయి. 'ఇవన్నీ దీనికెక్కడనించి వచ్చాయబ్బా!' అని ఆశ్చర్య పోయింది. తాను కొని ఇవ్వ లేదు. ఎక్కడో ఫ్రెండ్స్ దగ్గర నుంచి తెచ్చుకుందన్నమాట. మన దేశం, ఆచారాలు, సంస్కృతిలాంటివి గురించి నోరు తెరుస్తేనే గంయ్ మంటోందీమధ్య ప్రమీల. అటువంటిది తనంతట తనే ఇవన్నీ పెట్టుకుని వింటోందంటే ఆశ్చర్యమే. గుండెమీద కుంపటి కొంచెం చల్లబడింది. నిజానికి పిల్లలిద్దరూ తమ బంధువుల గురించి, చిన్ననాటి ముచ్చట్లు గురించి చెబుతూవుంటే వుత్సాహంగా వింటూ వుండేవారు. కాని క్రిందటి సారి ఇండియా వెళ్ళి వచ్చాక పిల్లలిద్దరూ తాము చెప్పే మాటలు నమ్మడం మానేశారు.

క్రిందటి సారి దేశం వెళ్ళినప్పుడు దగ్గర బంధువులింట్లో పెళ్ళయింది. అందరి బంధువులనూ వొకేసారి చూడవచ్చని తామూ వెళ్ళారు. అప్పుడు ప్రమీలకి పన్నెండేళ్ళు. శాంత పట్టు బట్టి పట్టు పరికిణీ, వోణీ వేయించి, పెద్ద జడ, దానికి జడగంటలూ కట్టి, నుదుటను తిలకం దిద్ది అసలు తెలుగు పిల్లలా తీసుకెళ్ళింది. 'కుందనం బొమ్మలా వుంది. ఎవరయినా ఎగరేసుకుని పోగలరు!' అంది నవ్వుతూ అత్తగారు. మామగారయితే, అమెరికా అసభ్య, అశ్లీల అనాగరికపు వేష భాషలకి లోనుగాక తెలుగు దనం వుట్టిపడిపోతున్న మనమరాల్ని చూసి తబ్బిబ్బయిపోయి శాంతని అదే పనిగా పొగిడాడు.

'వాట్, వాట్! తస్సాదియ్యా, గంగిరెద్దులా ఆ వేషమేమిటి?' అన్నాడు ఎనిమిదేళ్ళ వెధవ ప్రశాంత్, తనూ ఏదో అనాలని.

'వీడికింత తెలుగు ఎక్కడినించి వచ్చిందే? మేమే గంగిరెద్దుని చూసి చాలా కకాలమయింద'ని నవ్వాడు తండ్రి.

'వాళ్ళ నాన్న, గోదావరి భాషంటూ అచ్చ తెలుగుతో పచ్చితిట్లని కూడా నేర్పేస్తూ వుంటారు.' అని నవ్వింది శాంత.

'హోయ్! హోయ్! మరీ కోతలు కోసేస్తున్నారండోయ్. ఆయ. నాకు శాంతాకారం నేర్పించిన వారెవరుటండీ' అంటూ శాంతాకారం భుజగశయనం అంటూ ఆ శ్లోకాన్ని గడగడ చదివేశాడా ఎనిమిదేళ్ళా కుర్ర సన్యాసి.

'అరి నీ కడుపుడుక! ఎన్ని విద్యలు నేర్చావురా!' అని అత్తగారు వాడిని అక్కున జేర్చుకుంది.

'కొన్ని సంవత్సరాలయాక అసలు సిసలు భారతీయతని చూడాలంటే మనం విదేశాలకి వెళ్ళవలసి వస్తుందేమో' నని జోకేడు పెళ్ళికొచ్చిన పెద్దమనిషొకాయన.

అంతవరకూ బాగానే వుంది. అయితే జరిగేదేమిటంటే. అక్కడ పెళ్ళిలో ఆడపిల్లలు, ముఖ్యంగా ప్రమీల వయస్సు పిల్లలెవరూ పరికిణీ వోణీలు వేసుకోలేదు. అంతా గౌన్లూ, స్కర్టులు, పాంట్లు వేసుకున్నారు. ఒకరిద్దరు గుజరాతీ వేషం వేశారు. చాలా మంది మెడదాకా జుట్టు కత్తిరించుకున్నవారే. పొడుగు జుట్టున్న వాళ్ళు విరబోసుకున్నారు. తనలాగ దిష్టిబొమ్మల్లా వచ్చిన వాళ్ళింకెవరూ లేరు. అందరూ తనని చూసి నవ్వుకుంటున్నారనిపించింది ప్రమీలకి. అమెరికా నించి వచ్చిందని తనతో రెండు మూడు ఇంగ్లీషులో మాటలాడి వాళ్ళు లోకల్ గాసిప్‌లో పడిపోయారు. తన్నెవరూ పట్టించుకోలేదు. ఏమయితేనేమి కిందటి సారి ఇండియా ట్రిప్పులో పిల్లలిద్దరూ మారిపోయారు. ఇంత కాలం అమ్మా నాన్నా అబద్ధాలు చెప్పి మభ్య పెట్టారని వాళ్ళ వూహ. దాంతో అక్కడ వున్న మిగతా రోజుల్లో ప్రశాంత్ కొంచెం తిక్కగానే ప్రవర్తించాడు. వాళ్ల మామ్మని 'మేమ్మగేర్‌రూ' అని, తాతగారిని 'టేటగేర్‌రూ' అని అమెరికన్ ఏక్సెంట్‌తో పిలవడం మెదలు పెట్టాడు, వీడి తిక్కని ఒక్కసారి కళ్ళారా చూసిన పక్కింటావిడ 'విదేశాలలో పెరిగే పిల్లలకి బొత్తిగా డిసిప్లెన్

నేర్పరు బాబూ'అంది. అది విన్న ప్రశాంత్ వెంటనే అందుకున్నాడు. 'గాడిద గుడ్డు. మీ సుబ్బిగాడు దొంగచాటుగా సిగరెట్టు కాలుస్తున్నాడు, బోడి డిసిప్లేన్' అని. సుబ్బిగాడంటే పక్కింటబ్బాయి, పద్నాలుగేళ్ళవాడు. అది తరవాత చాలా గొడవయింది. అమెరికా వచ్చిన వెంటనే ప్రమీల తన జుట్టుని కత్తిరించేసుకుని, పిచిగ్గూడులా తయారు చేయించుకుంది.

ఇంతలో టెలిఫోను మ్రోగింది. 'అబ్బబ్బ! ఈ జంక్ కాల్సు కాదు కాని చంపేస్తున్నాయి.' అనుకుంటూ విసుగ్గా ఫోను తీసి 'హలో' అంది కొంచెం ధూకుడుగా 'ఇంకా ఆ మూడ్‌లోనే వున్నావా?' అవతలనించి భర్త కంఠం. 'టేకిటీజీ. ఈవాళ వంటగింట పెట్టుకోకు. ఎడిసన్‌లో కొత్త ఇండియన్ రెస్టారెంట్ ఓపెన్ చేశారుట. పెసరట్టులు ఇంట్రొడ్యూస్ చేశాడుట. చాలా బాగుందని విన్నాను. సాయంకాలం భోజనానికక్కడికి పోదాం.' అన్నాడు అప్పలరాజు.

' వద్దు వద్దు. నేను బాగానే వున్నాను. వంట చేసేస్తాను.' అని శాంత అంటున్నా వినిపించుకోకుండా ఫోను పెట్టేశాడు అప్పలరాజు. ఈ విషయంలో మాత్రం పిల్లలిద్దరూ తండ్రినే సపోర్టు చేరేస్తారని శాంతకి తెలుసు. ఏ దేశమేగినా ఎన్ని వేషాలేసినా అటు అన్నమాచార్యులు, త్యాగరాజు మీద, ఇటు ఆవకాయ, గోంగూర మీద అభిమానం వున్నంతకాలం మనవాళ్ళు తమ రూట్స్‌ని మరచిపోలేరని హాయిగా శ్వాస విడిచింది. 'అవునమ్మా, ఒకటి పరమాత్మకి సంబంధించినది. రెండవది జీవాత్మకి, అంటే ఆత్మారాముడికి సంబంధించినది. మన వాళ్ళలో తరతరాలుగా జీర్ణించుకు పోయిన సంస్కారానికది చిహ్నాలు' అన్నారు అత్తగారు తాను పిల్లల్ని గురించి ఆందోళన పడుతూ వుంటే. క్రిందటి సంవత్సరం పట్టుబట్టి తల్లితండ్రులనిద్దరిని అమెరికాకి రప్పించాడు అప్పలరాజు. వాళ్ళనెలాగయినా ఇక్కడ వుంచేయాలని చూశారు, కాని మామగారు వొప్పుకో లేదు. 'పనీ పాటా లేకుండా మహా బోరుగా వుంటోందని' గొడవ చేశారు. 'అక్కడికి వెళ్ళి చేసే రాచకార్యాలేమున్నాయి?' అని అడిగేవాడు అప్పలరాజు. అక్కడ గుళ్ళూ గోపురాలూ, పురాణాలూ, హరి కథలూ బోలెడు కాలక్షేపమని తండ్రి అంటే అప్పలరాజు నమ్మేవాడు కాదు. ఎందుకంటే ఆయనకలాంటి అలవాట్లు లేవు. ఎటొచ్చీ ఎరుగున్న ముఖాలు కనబడుతూ వుంటాయి కబుర్లు చెప్పుకోడానికి. అదొక్కటే కాదు. అక్కడ ఆయన స్వతంత్రుడు. ఇల్లంతా తన ఆధిపత్యంలో వుంటుంది. ఇక్కడ కూడా అల్లాగే వుండు, ఎవరు వద్దన్నారని అడిగేవాడు అప్పలరాజు. ' రబ్బరు స్టాంపు ప్రెసిడెంటిలాగ వుండ మంటావా? వెధవది ముక్కుపొడుం కొనుక్కోవాలన్నా నువ్వో, శాంతో తీసికెళితే కాని కుదరదు.' అని వాదించేవాడాయన. ముక్కుపొడుం, చుట్ట, సిగరెట్‌లాంటి అలవాట్లేమీ నిజానికాయనకి లేవు. ఇక్కడ తనది పరాధీనం బ్రతుకు అని ఆయన బాధ. ఆరు నెలలెలాగో వుండి చివరకి దేశం వెళ్ళిపోయారు. ఇక్కడ వాళ్ళకేమాత్రం అస్వస్థతగా వున్నారని తెలిసినా ఇక్కడ వీళ్ళు గిలగిలలాడిపోతూ వుంటారు.

పాపం, ఆ ముసలాయన వాకింగ్ ఎందుకు రావడం లేదో శాంత ఆలోచనలు తిరిగి ఆ దారిన పోయే దానయ్య మీదకి పోయాయి. ఏమయినా అనారోగ్యం చేసిందేమో, హాస్పటల్ లో పడేసివుంటారు. ఆయన అదృష్టవంతుడు. జబ్బు పడితే చూసుకోడానికి కొడుకో, కూతురు ఇక్కడ వున్నారు. అక్కడ తన తండ్రినెవరు చూసుకుంటారు? అత్త, మామమల్నెవరు చూసుకుంటారు? అమాంతంగా తండ్రి మీద, అత్త మామలమీద అందరి మాద కోపం వచ్చేసింది శాంతకి. ' ఇక్కడుంటే తీరిపోదూ, అక్కడేం బావుకుంటున్నారు?' అని విసుక్కుంది. అయినా వాళ్ళేం చేస్తారూ? తరతరాలుగా వేళ్ళు పాతుకుని పోయిన చెట్లని కూకటి వేళ్ళతో పెగిలించి ఇంకో చోట నాటడం సాధ్యమవుతుందా? శాంత మనస్సంతా చికాకయిపోయింది. గట్టిగా అరవాలనిపించింది. తన దేశానికి వచ్చిన కొత్తలో వొంటరి తనం భరించలేక అలాగే అరవాలనిపించింది. శాంతకి భయమేసింది. ఇలా ఇంట్లో కూర్చుని మనస్సు పాడు చేసుకోవడంకంటే ఏదయినా మాల్‌కి పోయి తిరిగొస్తే తీరిపోతుందనుకుని కారు ఎక్కి వుడ్‌బ్రిడ్జ్‌మాల్ కేసి వెళ్ళింది శాంత.

సాయకాకాలం అందరూ ఎడిసన్‌కి వెడుతూంటే, కారులో చెప్పింది. 'ఈవాళ రామారావు గార్ని చూశాను.'అని.

'ఎవరా రామారావు? ఏమా కథ' అన్నాడు రామారావు క్వశ్చన్ మార్కు ముఖం పెట్టి.

'డి.డి. రామారావు' కొంటె నవ్వుతూ చెప్పింది శాంత.

'ఎవరీ డీడీడిక్కులాయన?'

'చెప్పుకోండి చూద్దాం'

'డీ? డీ? దారిన పోయే దానయ్య' అని సమస్యని పూరించాడు ఉత్సాహంగా ప్రశాంత్. వాడు చాలా చురుకయిన వాడు.

'మధ్యాహ్నం వుడ్‌బ్రిడ్జ్ మాల్‌లో కనబడ్డారు. వెంట కోడలూ, మనవడూ వున్నారు. ఆయన భార్యకి మాల్స్ చూడ్డం బోరుట. అంచేత రాలేదు. వాళ్ళు తెలుగు వాళ్ళే. ఎటొచ్చీ వాళ్ళింటి పేరు డీడీ కాదు. కందుకూరి. 'గడగడా వాళ్ళ పుట్టు పూర్వోత్తరాలన్నీ వల్లించింది. ఆయనకి ఇద్దరు కొడుకులు. ఇక్కడున్నతను పెద్దవాడు. రెండవ కొడుకు నార్వేలో వున్నాడు. కొత్తగా హోమ్‌డేల్‌లో ఇల్లు కొనుక్కుని వారం రోజుల క్రితం మారారు. ఆ ఇల్లు చాలా బాగుంది. మధ్యాహ్నం తనూ వాళ్ళింటికి వెళ్ళింది. ఇల్లు మారడంతో యీవైపుకి వాకింగ్ రావడం లేదు.

'అబ్బ! ఇన్ని సంగతులెలా తెలుసుకున్నావు బాబూ!' అని ఆశ్చర్య పోయాడు అప్పలరాజు.

వుడ్‌బ్రిడ్జ్‌లో ఆయన్ని చూడగానే ప్రాణం లేచి వచ్చింది తనకి. చొరవ తేసుకుని తనే పలకరించింది. తరువాత వారం రోజుల్నించి తను పడ్డ ఆరాటమంతా కూడా చెప్పేసింది. ఆయన, కోడలూ ఇద్దరూ కూడా శాంతని చూసి ఆశ్చర్యపోయారు. అమెరికాలో అపరిచిత వ్యక్తి కోసం అంత ఆరాటపడిన శాంత విశాల హృదయానికాయన తన్మయుడయిపోయి 'మా కూతురు లేని లోటు తీర్చావమ్మా' అని వాళ్ళింటికి తేసుకెళ్ళారు. ఇది విన్న అప్పలరాజు ఆశ్చర్యంతో

'అయితే ప్రొద్దుటి పెసరట్ల ప్రహసనం కూడా చెప్పావా?' అని అడిగాడు.

'ఆ చెప్పాను'అంది తాపీగా.

'మై గాడ్! మీ ఆడవాళ్ళు నోటికి పూర్వాపరాలు తెలియవు.' కోపంగా తనెక్కడున్నాడో నన్నమాట మరచి కారుకి సడెన్ బ్రేక్ వేశాడు. గార్డెన్ స్టేట్ పార్క్‌వే మీద అలా సడెన్ బ్రేక్ వేయడమంటే ప్రాణాలమీదకి తెచ్చుకున్నట్లే. వీళ్ళ అదృష్టం బాగుండి వీళ్ళ వెనుక కారాయన కూడా తాపీగా వస్తున్నాడు. మెళుకువగా లేన్ మార్చి ఏక్సిడెంట్ తప్పించి, అప్పలరాజు నెత్తిన ఇన్ని అక్షింతలు వేసి వెళ్ళాడు.

'అమ్మా నువ్వు కాసేపు మాట్లాడకు. మై గాడ్ తిన్నగా మన్ని గాడ్ దగ్గరకి తీసుకెళ్ళగలరు నాన్న' అని కోపంగా అరిచేడు, భయపడిపోయిన ప్రశాంత్.

'ఆడదానికి చిన్నప్పుడు పితృ దండన, తరవాత భర్త దండన, చివరికి పుత్ర దండన అంటూ వుంటారు మీ మామ్మ. నాకు మొదటి రెండూ లేవుగాని, నువ్విప్పుడే మొదలు పెట్టావు' అంటూ నవ్వేసి, తరవాత నోరు మూసుకుని కూర్చుంది. ఆమె చాలా హుషారుగా వుంది. గత వారం రోజులూ ఆమె ఎంత మధన పడిందో అర్థమయింది అప్పలరాజుకి. దేశంలో వొంటరిగా వున్న తండ్రి గురించి ఆమె లోపల లోపల ఎంతగా ఆరాట పడుతోందో ఇప్పుడు తెలిసింది. మరి తన తలితండ్రులూ వృద్ధులే. అక్కడ వాళ్ళూ వొంటరిగానే వున్నారు. వాళ్ళని గురించి తనూ ఆలోచిస్తాడు కాని ఇంతటి ఆరాట పడడే? అదే ఆడవాళ్ళకి మగవాళ్ళకి తేడా అనుకున్నాడు. పదేళ్ళ క్రితమే అమెరికన్ సిటిజన్‌షిప్ తీసుకుని వాళ్ళని కూడా అమెరికా తెప్పించాలనుకున్నాడు. 'ఎందుకూ? అక్కడికి వచ్చి మీ పిల్లలకి బేబీ సిట్టింగ్ చేయడానికా? మా కోసం సిటిజన్‌షిప్ తీసుకుని ఏడవక్కరలేదు' అంటూ తండ్రి వ్రాశాడు. ఆయనెవరో మూర్తిగారుట, బెంగుళూరాయన ఆయన చెప్పాడుట వాళ్ళ అవసరాలకి తప్ప పిల్లలు మన మీద ప్రేమతో పిలవరని. దానికి తోడు ఆ నోట ఈ నోట విదేశాలలో మన వాళ్ళు తలితండ్రుల్ని, ముఖ్యంగా తల్లుల్ని ఎల్లా ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారో వింటూ వుంటారు. అలాంటి కేసులొకటి రెండు వుండచ్చు. అంతా అలాంటివాళ్ళేనని ఎందు కనుకుంటారు? 'ఇక్కడ నీళ్ళు లేవు, పవర్ లేదు, గేస్ దొరకటం లేదు అంటూ చికాకులు పడుతూ అక్కడెందుకు? నిశ్చింతగా ఇక్కడ వుండవచ్చునని తనూ, శాంత

ఎన్ని చెప్పినా వాళ్ళు వినిపించుకోరు. తనకయితే చాలా కోపం వచ్చేది.

మెనూ కార్డు కేసి చూస్తో ఎక్కడో ఆలోచిస్తున్న భర్తని 'ఏమిటాలోచన? తొందరగా ఆర్డరివ్వండి' అంటూ గతం లోంచి వర్తమానానికి లాక్కొచ్చింది శాంత.

'ఏమార్డరివ్వము, నా బొంద? పెసరట్టు శని, ఆదివారాలు తప్ప లేదుట. మెనూ కార్డుని టేబుల్ పై పడేసి, లెండి పోదాం ఇంటికి' అన్నాడు.

'డేడీ' అన్నాడు ప్రశాంత్. ముగ్గురూ వాడి కేసి ఆశ్చర్యంగా చూశారు. వాడెప్పుడూ 'నాన్న' అ పిలుస్తాడు. డేడీ అని పిలవడంలో వాడు తన నిరశన చూపిస్తున్నాడని అర్థం చేసుకున్నాడు అప్పలరాజు.

'ఒకే, ఒకే! మై బోయ్! నా మెనూ కూడా నువ్వే ఆర్డరిచ్చేయ్'అని కుర్చీ మీద రిలాక్సయి కూర్చున్నాడు. వాడంతకంటే తెలివయిన ఘటం. తన బాధ్యత కూడా తల్లికప్పగించేశాడు. వాడిని చూస్తూ తిరిగి గతంలోకి వెళ్ళిపోయాడు అప్పలరాజు.

చిన్నప్పటినుంచి తనూ, తండ్రీ ఎప్పుడూ వాదనలు వేసుకుంటూనే వుండేవారు. ముఖ్యంగా ఆ తరంవాళ్ళ చాదస్తాలు, ఆచారాలు తనకి అనాగరికంగా తోచి, ఆ విషయమై తండ్రితో తగువులాడుతూ వుండేవాడు.

'పోరా వెధవా, ఇప్పుడే ఇలా వున్నావు. రేప్పొద్దిన్న అన్నీ వుడిగి, నీ పంచ పడితే ఇంకేం చేస్తావో' అనేవాడు తండ్రి.

'ఏముంది? నువ్విప్పుడు నన్నెలా చూసుకుంచున్నావో, అప్పుడు నిన్నలా చూసుకుంటాను' అని తను నవ్వేవాడు. ఆయనంటే భయంకంటే భక్తి ఎక్కువగా వుండేది. తండ్రి తనకి చనువెక్కువ ఇచ్చాడు. ఆయనపైపైకి కనబరిచే విసుగూ, చివాట్ల వెనక అనంతమైన ప్రేమ, అభిమానాల్ని చూసేవాడు. అయితే ఆయనకి కూడా తనని సరిగ్గానే అర్థం చేసుకున్నాడనే గట్టి నమ్మకం తనకుంది. ఇప్పుడు చరిత్ర పునరావృత్తమవుతోంది.

'ఇంతకీ ఆ డీడీక్కుల రామారావు గారింకేమిటన్నారు?' అనడిగాడు దోశ నములుతూ.

'మరీ ఆయనన్నంత చులకనగా తీసేయకండి. ఆయన చాలా పెద్దవాడు. ఐ.ఏ.యస్. ఆఫీసరు. ఢిల్లీలో సెంట్రల్ గవర్నమెంటులో శక్రటరీగా చేసి రిటయిరయారు.' అంది శాంత.

'అయితే ఇక్కడాయనకి కష్టమేనే! అక్కడ రాచకార్యాలూ, కోడి తోకలూ – అవే కాక్ టేయిల్స్ వగయిరా వగయిరాలతో చాలా బిజీ లైఫ్ లీడ్ చేసి వుండాలే? మరి ఇక్కడిలా అజ్ఞాతవాసంలో ఎలా వుండగలుగుతున్నారు?'

'వానప్రస్థంట.'

'మధ్యలో ఇంద్రప్రస్థంలాగ, ఈ వానప్రస్థం ఏమిటి?'

'అదే వెనకటి రోజుల్లో వయస్సొచ్చాక, గృహస్థాశ్రమం విడిచి వాన ప్రస్థాశ్రమం స్వీకరించేవారు కదా. ఆ రోజుల్లో మేము అడవికి వెళ్ళేవారు. ఈ రోజుల్లో అమెరికాకి వచ్చామని నవ్వాడాయన.'

'భలే తమాషా మనిషేనే, అమెరికాని పట్టుకుని అమాంతం అడివి అనేశాడు!' అంటూ నవ్వాడు అప్పలరాజు.

ఆయనింకా చాలా చెప్పాడు. ఉద్యోగం చేసే రోజుల్లో తీరిక లేక చదవవలసిన పుస్తకాల బేక్ లాగ్ పెరిగి పోయిందిట. ఇప్పుడన్నీ తీరిగ్గా చదువుకుంటూ నిష్పూచీగా జీవితం గడుపుతున్నానని చెప్పాడు. ఇంకో మాటన్నాడు.

'ఏముందీ, ఎక్కడికయినా వెళ్ళేటప్పుడు, పిల్లల్ని వొక చంకన, మా ఇద్దర్ని ఇంకొక చంకనా వేసుకు కారెక్కుతారు మా కొడుకూ కోడలూనూ. వాళ్ళెక్కడికి తీసుకెళ్ళితే అక్కడికి వాళ్ళతో తిరుగుతుంటాం' అన్నాడాయన. అది లైట్ హార్టెడ్‌గా అన్నాడో, మరి బాధతో అన్నాడో శాంతక అర్థం కాలేదు. అయితే ఆయన మాటలకి కోడలు పకపక నవ్వేసింది. ఆయన తమాషాగానే అని వుంటాడని వూహించుకుంది శాంత. తను అక్కడ వుండగానే ఆయన కోడలిని అడిగాడు.

'ఏవమ్మా, వచ్చే శనివారం ఇస్లిన్‌లో ఏదో ఇండియన్ ప్రోగ్రాం వుందనుకుంటా, మనం వెడుతున్నామా?' వెడుతున్నామా అనే అడిగాడు కాని వెడదామా అని అడగలేదు. శాంత గమనించింది. అయినా కోడలు తికమక పడింది. శనివారం నాడు భర్త ఆఫీసు వాళ్ళంతా పిక్ నిక్ వెడుతున్నారు. భర్త వెళ్ళి తీరాలి. అయితే బాస్‌ల భార్యలు కూడా వస్తున్నారు. తను వెళ్ళక పోతే బాగుండదు. కాని అత్త మామల్ని వదిలేసి వెళ్ళడం తన కిష్టం లేదు. ఇప్పుడు మామగారు ఇలా అడిగారు. మంచి ఇరకాటంలో పడింది. పైగా కొంచెం గిల్టీగా ఫీలయింది. నెమ్మదిగా చెప్పింది అసలు విషయం. తాను వెళ్ళక పోతే తప్పకుండా ఆ ప్రోగ్రాంకి తీసుకెడతానంది.

'ఛ, ఛ, మా కోసం నువ్వు మానుకోవడమేమిటి? అక్కడ అందరూ తప్పు పట్టుకుంటారు. నువ్వు వెళ్ళి తీరవలసిందే. మేము ఇది కాకపోతే ఇంకోనాడు వెళ్ళచ్చు. తరచు ఏవో వుంటానే వుంటాయి కదా?' అన్నాడాయన. మామా కోడళ్ళు ఒకరికోసం మరోకరు సర్దుకోవాలని తాపత్రయ పడుతున్నారు.

'పోనీ–' అని మొదలు పెట్టి ఆగిపోయింది శాంత. పోనీ, నేను తీసుకుని వెడతానని చెప్పబోయింది. ఇంతలో శనివారం రాత్రి బేస్కెట్ బాల్ ఫైనల్స్ టి.వి.లో వస్తుంది. భర్త, స్నేహితులు, వాళ్ళ భార్యలూ అయిదారుగురు జంటలు తమ ఇంటికి వస్తున్నారు. వాళ్ళు శాంత చేతి వంట కోసం కాచుకుని కూచున్నారు. ఆమె 'పోనీ–' అని ప్రారంభించి ఆగిపోవడం ఆయన గమనించాడు. దానికి కారణంకూ డా ఆయన గమనించక పోలేదు.

'ఈ రోజుల్లో అందరికీ ఏవో వుంటూనే వుంటాయి. మనం వర్రీ కాకూడదు' అని చెప్పి, శాంత లేచి వచ్చేస్తున్నప్పుడు నవ్వుతో అన్నాడు.

'ప్రేమ వుంది చూశావూ, అదొకప్పుడు చాలా భయానకంగా వుంటుంది.'*********

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్!




భావవీచిక *17*

## విప్లవగీతం

ప్రస్తుతకాలం విప్లవచిహ్నం ఎరుపు –
కవన పితామహుని గుండెలు మండినా,
కార్మికసంఘాలు కలసికట్టుగీతాలు పాడినా,
మునుముందు ఆకళ్ళ నిండేది ఎరుపు
ఆపైన వర్షించేవి రుధిరధారలు

ఏ కవిత వ్రాసినా – ఏ కథలు చదివినా
ఏముంది మనకు గర్వకారణం.....?
ప్రగతి సాగేది విప్లవశిఖరాల వైపు
జనత నడిచేది మండేటి సూరీడివైపు

–ధనికొండ వెంకటేశ్వరి

*Hyderabad, AP*

# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**************************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**************************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**
**Free Parking on Big Daddy Parking Lot**
UPS Shipped on Mail Orders



## JYOTHI SILKS & JEWELS

19 RUTGERS LANE
PARSIPPANY, NJ 07054
201-882-2829 FAX 201-575-4482

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

EVERY SAREE IS ONE OF ITS KIND.

## ALSO

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

SPECIAL PRICES FOR
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________________________
Last First

________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________

ADDRESS: ________________________
No. Street

________________________
City State/Zip Code

PHONE: ________________________
Home Office

OCCUPATION: ________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:__________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:________________________
Address:________________________

City/State/Zip Code____________________

# పరిచయాలనెన్నో రేడియోద్వారా అందించిన శ్రీ సలాది పరిచయం

1926లో విజయవాడలో జన్మించిన శ్రీ కనకారావు సలాది ఇంతింతై వటుడింతై, బందరు హిందూ కాలేజీలో 1944 లోను,కాకినాడ పి.ఆర్.కాలేజీలో 1946లోను చదువుకుని 1948 లో ఆకాశవాణి విజయవాడకేంద్రంలో అతి చిన్న ఉద్యోగంలో చేరి, ఆకాశవాణి విశాఖకేంద్రంలో 1984లో ఉన్నతోద్యోగిగా పదవీవిరమణ చేశారు.



కారణజన్ముడైన కనకారావు శతభిషానక్షత్రజాతకుడైనందున, తన సేవలు, ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని, విశ్వమానవుడనిపించుకుందామని ఆశించాడు. బాల్యంలోనే ఒక స్వామీజీ తానొక కారణజన్ముడని, ప్రత్యేక చరిత్ర తన చేతలతో సృష్టిస్తాడని, విశ్వమానవుడన్నకీర్తి ఆర్జిస్తాడని చెప్తే, 1983లో విజయవాడలో ఒక కేరళ జ్యోతిష్కుడు, ఆయనను పిలిచి 'పదవీవిరమణ త్వరలో చేస్తావు. మహోన్నతవ్యక్తివి కానున్నది సత్యం. నీ కీర్తి, విశ్వవ్యాప్తంగా విశదమౌతుంది' అని చెప్పాడు.

మల్లెపువ్వులాంటి ఆయన పేరు 'సలాది'గా భారతదేశ ఎల్లలు దాటింది. నాగరికలోకానికి అమరలోకంలాంటి అమెరికాలో 1993లో ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు సమ్మేళన కార్యక్రమాల సమయంలో, విశ్వవేదికపైన 'మల్టీ టాలెంటెడ్' అనిపించుకుని తానావారి అవార్డు పొందారు. ఆనాటి మధ్యాహ్నమే శ్రీ సలాది రచన 'తానావారి స్వాగతగీతం' వేలాది ప్రపంచ తెలుగు ప్రతినిధులు విని ఆనందపరవశులయ్యారు. అక్టోబరు 2 వ తేదీన 'తెలుగు కళా సమితి' చేత సన్మానితులయ్యారు.

'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న నానుడి ఆయన నానుడి నిజమైంది. 'కృషి వుంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులౌతారు' అన్న సామెతను ఆయన ఋజువుచేశారు. విజయవాడ, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పనికొచ్చే సలహాలను పెద్దలకు సకాలంలో అందజేసిన వ్యక్తి ఆయన. వర్తమానకాలంలో ప్రజలను పట్టి పీడిస్తున్న అనాచారాలను, దురాచారాలను రూపుమాపడానికి దేశప్రజలనందరినీ జాగృతం చేయడానికి 'ఆకాశవాణి'ని ఒకవరంగా ఉపయోగించుకున్న మహావ్యక్తి ఆయన. గాయకుడు, నాయక ప్రవృత్తి ఉన్న వ్యక్తి, సంఘసేవకుడు, దేశాభిమాని, నటుడు, వక్తగా 'ఉపన్యాసకేసరి', 'కళాత్మ' బిరుదాంకితుడు. 'సలాదిటైమ్స్' అన్న పక్షపత్రిక సంపాదకుడు. త్రివర్ణపతాకం అంటే ఆయనకు ప్రాణం. ఎన్నో రచనలు గావించారు. 1943 నుండి ఆయనకు ఫోటోలు తీయడమంటే ఒక సరదా. ఒక్కొక్క ఫోటోకు ఒక్కొక్క కథగల వేయిఫోటోలు ఆయనవద్దగల సంపద. ఆయనకు యిద్దరు కుమార్తెలు, యిద్దరు కుమారులు. రెండవకుమారుడు మహేష్ మొన్నజరిగిన తానా సభలకు సాంస్కృతకార్యక్రమాలకు సారథిగా వ్యవహరించారు. మన తె.క.స. సభ్యులు, తెలుగు జ్యోతి సంపాదకవర్గసభ్యులు, మాజీ ట్రస్టీ కూడా.

1963 నుండి 1984 వరకూ రేడియో వ్యక్తిగా ఆయన 10,000 కార్యక్రమాలను సమర్పించారు. విశాఖ రేడియో కేంద్రం అంటే 'సలాది బాణి – ఆకాశవాణి' అనీ, ' కనకారావు సలాదీ – కనకానికి నీ వెల ఏది' అనీ, 'కనకారావు సలాది – కళాకారుల పునాది' అని పలువురి చేత కొనియాడబడిన వ్యక్తి. 'కలియుగ ప్రత్యక్ష వైకుంఠం – తిరుపతి', 'భగీరథ యత్నం – నాగార్జునసాగరం', 'అందాలగని – కాశ్మీరం' అనే నృత్యరూపకాలు సమర్పించడమేగాక, దివిసీమపై పిడుగులాంటి అల వలన వేలాది ప్రజలు మరణించిన ప్రాంతం స్వయంగా చూసి, వారికి సహాయం అందించమని 'ప్రళయ పయోధి జలే' అన్న ప్రత్యేక రూపకం సమర్పించి అటు బాధితుల, యిటు ప్రభుత్వ మన్ననలు పొందారు. 1974 నుండి యీనాటివరకు అమరగాయకుడు శ్రీ ఘంటసాల వర్థంతులు అటు రేడియోలోనూ, యిటు సాంస్కృతిక సంస్థలద్వారా నిర్వహిస్తున్నారు. ఆయన రచించిన భక్తి, దేశభక్తి, ప్రబోధ, భావగీతాలలో కొన్ని యీనాటివరకు రేడియోలోనూ, టీవీలోనూ ప్రసారితమౌతూనే ఉన్నాయి. 'ముచ్చటగా ఎగురుతోంది మువ్వన్నెల జండా' అనే గీతం బహుళప్రచారం పొందింది. 1985లో ఆయన జన్మదినంనాడు 'సలాది కవితలు' ఆవిష్కరించబడి, పండితులచే ' ఉపన్యాసకేసరి' అనే బిరుదు పొందారు. ఖర్గపూర్, హైదరాబాదు రవీంద్రభారతి, మద్రాసు ఇంటర్నేషనల్ పెన్షనర్స్ కాన్ఫరెన్స్, విశాఖ, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం, రెడ్డిపల్లి, చిట్టివలసలలో ఘనసన్మానాలు పొందారు. విజయవాడ ఆకాశవాణి క్లబ్ వార్షికోత్సవాలలో ఏకపాత్రాభినయం చేసి, 'ఇసుపగుగ్గిళ్ళు', ' అల్లీముఠా', 'నామాటే నెగ్గింది', 'ఆత్మార్పణం', 'తోడేళ్ళు', 'తెలుగుతల్లి' మొదలగు నాటకాలలో నటించారు.

ఇవేగాక, సుమారు 300 మంది ఉత్తరాంధ్రలోని రంగస్థలనటులను పరిచయంచేసి నాటకరంగానికి ప్రాణంపోశారాయన. చలనచిత్రరంగంలో ధ్రువతారలు శ్రీయుతులు ఎన్. టి.ఆర్, అక్కినేని, గుమ్మడి, జగ్గయ్య, జె.వి. సోమయాజులు, నూతన్‌ప్రసాద్, డా. ప్రభాకరరెడ్డి, కే.వి. చలం, రావుగోపాలరావు, కుమారి పూర్ణిమ, ప్రదీప్, సంగీత దర్శకుడు యస్. రాజేశ్వరరావు, యం.యస్. రామారావు, వైణికుడు చిట్టిబాబు, పీసపాటి, యండమూరి, శ్రీమతి అబ్బూరి కమలాదేవి మొదలగు వారనేందరినో శ్రోతలలోకానికి పరిచయం చేశారు. కుష్ఠురోగ బాధితుడైన ఒక రంగస్థల కళాకారుని పరిచయం రేడియోద్వారా వినిపించి, ఆ కాపీని పంపించి, శ్రీమతి జమునద్వారా జీవనభృత్యం ఏర్పాటు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా, కేంద్రప్రభుత్వం హైదరాబాదు రీజనల్ ఫిలిం సెన్సారుబోర్డులో సభ్యునిగా నియామకం పొందారు. 'కళామతల్లి సేవలో మీ కృషి హర్షణీయం – మీ జీవితం ధన్యం' అని శ్రీ నందమూరి తారక రామారావు గారిచే అనిపించుకున్నారు. రాజాలక్ష్మి ఫౌండేషన్ స్థాపకుడు, ప్రఖ్యాత వాణిజ్యవేత్త శ్రీ పి.వి. రమణయ్యరాజాగారిచే 'సాహిత్యచక్రవర్తి'గా గుర్తింపు పొందారు.

అనన్యసామాన్య ప్రతిభలు కలిగి, తన వాక్చాతుర్యంతో తెలుగువారి హృదయాలను చూరగొని, పదుగురికి పండుగలు చేసిన కరుణారసహృదయుడు శ్రీ కనకారావు సలాది పరిచయం మన జ్యోతికో నీరాజనం.

పరోక్షంగా ఆయనకు ఔన్నత్యానికి తోడ్పడిన ఆయన సతీమణి శ్రీమతి జయలక్ష్మిగారికి తె.క.స., తెలుగు జ్యోతుల తరఫున అభినందనలు.

— కిడాంబి రఘునాథ్

శ్రీముఖ దీపావళి కార్యక్రమం – నవంబరు 13, 1993
న్యూ బ్రన్స్విక్ హైస్కూల్, న్యూబ్రన్స్విక్, న్యూజెర్సీ
Srimukha Deepavali Celebrations - Nov. 13,1993
New Brunswick High School, New Brunswick, NJ

**MATRIMONIALS..OCTOBER 1993**

**F93085503:** Alliance from brahmin Doctors/Engineers for a 5'4½", girl 28yrs. fair, software engr. Pl.w.r.to Dr. B.K. Ramaraju, 2630 Stringham Av. #A229, Salt Lake City, UT 84109,(801)484-7876

**F93095602:** Alliance wanted for a sister, 42, 5'3", Class I officer working inIndia from Telugu/Kannada Brahmins. Write to D.N.Rao, 35/2 4th Cross, RMV Extn. Bangalore - 560 080.

**F93095702:** Alliance from south indian brahmins for a girl, 37 yrs. presently teaching in Central School Bangalore. Contact: Krishna Rao, Margosa Lodge, 1 Krishnaraja Blvd. Chamarajapura, Mysore 570 004.

**M93083503:** Alliance from brahim girls, Doctors from US or India for a 6', Fair Doctor, 32 Yrs. PG. Gl. Surgery. Pl. w. r. to Dr. B.K. Ramaraju, 2630 Stringham Ave. #A229, Salt Lake City, UT 84109, (801) 484-7876.

**M93103601:** Correspondence invited for an Andhra Boy, M.S. (Chem. Engg), 35 yrs. 5'7", Greencard holder from cultured Andhra girls. Please call (908) 422-6787

*******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

*****************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552




North South Foundation, 2 Marissa Ct. Burr Ridge, IL 60521 organized Walk/Bike-a-thon on Sept. 26th, 1993 in Burr-Ridge, IL which fetched $13,500 to fund 100 scholarships for the needy. The participants came from all walks of life and trekked nearly 28 miles. AT & T was the corporate sponsor along with a $2000 contribution.

The North South Foundation provides academic scholarships to brilliant students who can't afford to go to college. The scholarships are granted through BREAD (Basic Research Education and Development Society), a sister organization in India. There is absolutely no discrimination based on religion, caste, creed, sex or geographic region.

For further information about the activities of the Foundation, please contact Dr. Ratnam Chitturi at (708) 323-1966.

## జేగంటలు

మబ్బులు మబ్బులు మబ్బులు
శ్రావణి ముంగిట ముగ్గులు
కన్నెబుగ్గ నునుసిగ్గులు
నేలమోవిపై నింగి ముద్దులు.

మెరుపులు మెరుపులు మెరుపులు
నింగి ప్రియుని తొలిపిలుపులు
నేలచెలికి విరితూపులు
ప్రేమఋతువులో కొసరుచూపులు.

చినుకులు చినుకులు చినుకులు
తొలకరి తొలకరి చినుకులు
నింగీ నేలా వలపులు
ప్రణయానికి తొలిపలుకులు.

జల్లులు జల్లులు జల్లులు
జడిగా వడిగా జల్లులు
నేలమనసుపై మల్లెలు
రంగు రంగు హరివిల్లులు.

వానలు వానలు వానలు
తెరిపిలేని విరివానలు
ధారలు ధారలు ధారలు
ప్రణయరాగ రసధారలు.

తడిసిన పుడమికి మొలకలు
తనిసిన తల్లికి పులకలు
పుడమి ఒడిని సిరిపంటలు
జగతి గుడికి జేగంటలు.

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

*Your articles and help are very well appreciated. Please participate.*

## ANSWERS TO TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH

1. April 7. Observed by New York State, to commemorate the probable discovery of New York harbor by Giovanni da Verrazano in April, 1524.
2. Feb. 15. Birthday of a pioneer crusader for equal rights for women.
3. April 14. In 1890 the First International Conference of American States, meeting in Washington, was held on that date. A resolution was adopted which resulted in the creation of the organization known today as the Pan American Union, by presidential proclamation.
4. April 30 in 1993. Tree-planting day. First observed April 10, 1872, in Nebraska. It is now observed in most states, usually observed on the last Friday in April.
5. May 9 in 1993. Always the second Sunday in that month. First celebrated in Philadelphia in 1908, Mother's day has become an international holiday.
6. June 20 in 1993. Always the third Sunday in June.
7. Name popularly given to May 1st. Celebrated as Labor Day, in most of the world, and by some groups in the U.S. Observed in many schools as a Spring Festival.
8. June 14.
9. Oct. 24. By presidential proclamation, to commemorate the founding of the United Nations.
10. Feb. 14. Festival of a martyr beheaded at Rome under Emperor Claudius. Association of this day with lovers has no connection with the saint and probably had its origins in an old belief that on this day birds begin to choose their mates.
11. Sept. 17. President Truman, Feb. 29, 1952, signed a bill designating Sept. 17 as annual citizenship day. It replaced I Am An American Day, formerly third Sunday in May, and Constitution Day, Sept. 17.
12. Feb. 2. A popular belief is that if the groundhog sees his shadow on this day, and he returns to his burrow and winter continues six weeks longer.
13. Feb. 1. To commemorate the signing of the 13th Amendment, abolishing slavery. Feb. 1, 1865, by presidential proclamation.
14. May 22. First proclaimed 1935 in commemoration of the departure of the SS Savannah, from Savannah, Georgia, on May 22, 1819, on the first successful transatlantic voyage under steam power. By presidential proclamation.
15. By act of Congress, the first Thursday in May.
16. Oct. 31. The evening before All Saints or All-Hallows Day. Informally observed in the U.S. with masquerading and pumpkin decorating. Traditionally an occasion for children to play pranks.
17. Oct. 4 in 1993. Always first Monday in October, by presidential proclamation.
18. Dec. 15. By act of Congress. Bill of Rights took effect Dec. 15, 1791.
19. May 15 in 1993. Always third Saturday of May, By presidential proclamation. Replaces Army, Navy and Air Forces Day.
20. April 22. First held in 1970, to focus on environmental problems.


**TRAVELLERS CHOICE**

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU CUSTOMER ASSISTANCE PROGRAM NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents